

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 07 | సంచిక 147 | ఎడిటర్ : బరిగెల శివ | మంగళవారం 28, ఏప్రిల్ 2026 | పేజీలు 8 | వెల రూ. 5


పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# సతాయింపే.. సక్కదనమా !










ప్రజలను సతాయిస్తూ సంబరపడుతున్నారు

పెట్రోల్ డీజిల్ అకస్మాత్తు కొరత

కారకులు ఎవరు కారణమేమిటి

చెప్పా పెట్టకుండా పెట్రోల్ బంకులు మూసేస్తున్నారు

ముందస్తు సమాచార మివ్వడంలో ముందుచూపు లేని ప్రభుత్వాలు

పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతున్న జనం

ఎమర్జెన్సీ పరిస్థితులను ఎలా తట్టుకోవాలి

ప్రజలను వేధించాలనే ఆలోచనలు రావడం ఊహించని మోసం

దేశవ్యాప్తంగా తెలుగు రాష్ట్రాల్లోనే పెట్రోల్ డీజిల్ కొరత వింతగా ఉంది

ప్రజలను పరుగులు పెట్టిస్తూ వేధింపులకు గురి చేస్తున్నారు

పెట్రోల్ బంకుల బందులనేవి పైస సంపాదన కోసమేనా

డాక్టర్ బరిగెల శివ

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్ :**

అకాస్మాత్తుగా తెలుగు రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ కొరతగా మారడం వెనకాల రాజకీయ కుట్రలు దాగి ఉన్నాయని డాక్టర్ బరిగెల శివ పేర్కొన్నారు.ప్రభుత్వాలకు ముందస్తుగా సమాచారం ఉన్నప్పటికీ పెట్రోల్ డీజిల్ కొరతపై ప్రభుత్వాలు అధికారికంగా ప్రజలకు ప్రకటనల రూపంలో తెలియజేయకపోవడం తీవ్రంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.ప్రజల మేలు కోరుకోవడం ఇష్టం లేకనే ప్రభుత్వాలు ఇంధనం కొరతపై ముందస్తు సమాచారం చేరవేయడం దాటవేశారని తెలుస్తుందన్నారు.ఎమర్జెన్సీ ప్రయాణాలు చేయవలసిన ప్రజలందరూ ఎక్కడికక్కడే నిలిచిపోయి ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలిపారు.రెండు రాష్ట్రాల వ్యాప్తంగా ఎక్కడ చూసినా పెట్రోల్ బంకులలో పెట్రోల్ డీజిల్ కోసం బారులు తీరుతున్న జనాన్ని చూసి ప్రజలు తెలంగాణ వాదులు విస్తు పోతున్నారని గుర్తు చేశారు.కొన్నిచోట్ల పెట్రోల్ లభ్యమవుతుండగా ఉదయం నుండే డీజిల్ అందుబాటులో లేకపోవడంతో. వాహనదారులు విపరీతమైన నిరుత్సాహంలో ఉన్నారని అదే సందర్భంలో ఆందోళన చెందుతున్నారని తెలియజేశారు.కారణం లేకుండా ఇప్పటికే పెట్రోల్ డీజిల్ ధరలను పెంచారని దానికి తోడుగా ప్రజలను ప్రయాణ సౌకర్యాలకు

- మిగతా 2లో..



డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్

## పోలీసుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర డిజిపి

రాష్ట్ర పోలీస్ బాస్ నిర్ణయాలు పోలీస్ శాఖకు మేలు చేస్తున్నాయి

కష్టతరమైన నిర్ణయాలను సునాయాసంగా చేసిన నిరూ స్తున్నారు

పోలీసుల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నారు

ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చొరువు చూపుతున్నారు

పోలీసులకు శుభవార్త చెప్పిన డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్




2

## డీజీపీగా పదోన్నతి ప్రజాసేవకోసమే

పోలీస్ శాఖలో అత్యున్నత హోదా కలిగిన పదోన్నతి పొందుకున్న మహేష్ భగవత్ ఐపీఎస్.

లా అండ్ ఆర్డర్‌కు తగిన న్యాయం చేస్తున్నారు.

రాష్ట్ర పోలీస్ శాఖ శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక కర్తవ్యాన్ని బలపరుస్తున్నారు

డీజీపీగా పదోన్నతి పొందిన మహేష్ భగవత్ ఐపీఎస్ ను కొనియాడిన జై భీమ్ సంస్థల చైర్మన్.



2

## మోడీ ప్రభుత్వ వైఫల్యంతో దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత

6

## నిప్పులు" చెరుగుతున్న" నిఘా విభాగం

6

అక్రమార్కుల ఆగడాలను అట్టే పసిగట్టేస్తున్నారు

భూకబ్జాదారులకు వణుకు పుట్టిస్తున్నారు.

జటిలమైన సమస్యల పట్ల అద్భుతమైన విచారణ చేస్తున్నారు.

సీపి సన్ ప్రీత్ సింగ్ పరిపాలనలో మరింత బలపడిన నిఘా విభాగం

తప్పులకు పాల్పడుతున్న అధికారులపై తక్షణ చర్యలకు నివేదికలు ఇస్తున్నారు.

నిఘా విభాగంలో ఏసిపి జితేందర్ రెడ్డి అరుదైన అధికారి.

స్టేషన్ల వారీగా కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.

సెంట్రల్ జోన్ (సీఐ) ఇంచార్జ్,ఎస్బి అడ్మిన్ ఆఫీసర్ పరిజ్ఞానాలకు కొదవలేదు.

## నూతన ఐ&పీఆర్ ప్రత్యేక కమిషనర్‌ను కలిసిన జేఏసీ నాయకులు

**హైదరాబాద్ (జై భీమ్ న్యూస్)**

నూతన ఐ&పీఆర్ ప్రత్యేక కమిషనర్ ముకుంద రెడ్డిను జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా టీవీ6 బి నరసింహ చారి,జై భీమ్ సంస్థల ఫౌండర్ & చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ కేబుల్ టీవీ న్యూస్ ఛానళ్లలో పనిచేస్తున్న జర్నలిస్టులందరికీ అక్రిడేషన్ సదుపాయం కల్పించాలని కోరారు. సోమవారం జరిగిన ఈ సమావేశంలో, కేబుల్ టీవీ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. ప్రత్యేకంగా, వార్తల సేకరణలో ఎదురవుతున్న ఇబ్బందులు, ఛానల్ ప్రసారానికి సంబంధించి నెట్‌వర్క్ ఆపరేటర్ల నుంచి ఎదురవుతున్న ఆర్థిక సమస్యలను వివరించారు. రాష్ట్ర స్థాయిలో 12 మందికి, జిల్లా స్థాయిలో నలుగురికి చొప్పున పాత విధానంలోనే విలేకరులకు అక్రిడేషన్లు మంజూరు చేయాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ విషయాలపై స్పందించిన కమిషనర్ ముకుంద రెడ్డి, కేబుల్ టీవీ జర్నలిస్టుల సమస్యలను నూటికి నూరు శాతం పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని జేఏసీ నాయకులు తెలిపారు.



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

## కాజీపేట జంక్షన్‌లో ఎండల నివారణకు గ్రీన్ మ్యాట్ షేడ్

**ప్రయాణికులకు ఉపశమనం**
**ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న**



**కాజీపేట, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

పెరుగుతున్న ఎండల తీవ్రత నేపథ్యంలో ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని కాజిపేట జంక్షన్ పరిసర ప్రాంతంలో రోడ్డు ప్రయాణికుల కోసం ప్రత్యేకంగా గ్రీన్ మ్యాట్ షేడ్‌ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించడం విశేషం. ఇటీవల రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరుగుతూ ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ముఖ్యంగా పాదచారులు, ఆటో డ్రైవర్లు, ద్విచక్ర వాహనదారులు, బస్సుల కోసం వేచి ఉండే ప్రయాణికులు ఎండ కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితులను గమనించిన ట్రాఫిక్ పోలీసులు ప్రజలకు కొంత ఉపశమనం కలిగించాలనే ఉద్దేశంతో ఈ గ్రీన్ మ్యాట్ షేడ్‌ను ఏర్పాటు చేశారు. ఈ షేడ్ ఏర్పాటులో స్థానిక వ్యాపారి రాకేష్ (శ్రీ రామ్ సైకిల్ షాప్ యజమాని) కీలక పాత్ర పోషించారు. ఆయన స్వచ్ఛందంగా ముందుకు వచ్చి సహాయం అందించడంతో పనులు వేగంగా పూర్తయ్యాయి. పోలీసుల సేవా భావం, స్థానికుల సహకారం కలిసివచ్చి ఈ కార్యక్రమం విజయవంతమైంది. గ్రీన్ మ్యాట్ షేడ్ ఏర్పాటు వల్ల ఎండ కిరణాలు నేరుగా పడకుండా అడ్డుకట్ట పడటంతో, అక్కడ వేచి ఉండే ప్రయాణికులకు కొంత చల్లదనం లభిస్తోంది. ముఖ్యంగా మధ్యాహ్న సమయంలో ఇది ఎంతో ఉపయోగకరంగా మారింది. ఈ సందర్భంగా కాజీపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ పి. వెంకన్న మాట్లాడుతూ, ప్రజల సౌకర్యం కోసం ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని, భవిష్యత్తులో మరిన్ని ప్రధాన కూడళ్లలో కూడా ఇలాంటి షేడ్‌లను ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రయాణికులు ఈ చర్యపై సంతోషం వ్యక్తం చేస్తూ ట్రాఫిక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన ఈ కార్యక్రమం స్థానికంగా ప్రశంసలు అందుకుంటోంది.

## పోలీసుల జీవితాల్లో వెలుగులు నింపుతున్న రాష్ట్ర డిజిపి

**రాష్ట్ర పోలీస్ బాస్ నిర్ణయాలు పోలీస్ శాఖకు మేలు చేస్తున్నాయి**
**కష్టతరమైన నిర్ణయాలను సునాయాసంగా చేసిన నిరూ స్తున్నారు**
**పోలీసుల మనోభావాలకు పెద్దపీట వేస్తున్నారు**
**ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉండేలా చొరువు చూపుతున్నారు**
**పోలీసులకు శుభవార్త చెప్పిన డీజీపీ శివధర్ రెడ్డి ఐపీఎస్**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణ పోలీసు శాఖ సిబ్బందికి డీజీపీ బి. శివధర్ రెడ్డి శుభవార్త తెలిపారు. పోలీసుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ఇకపై ప్రతి పోలీసు ఉద్యోగికి వారి పుట్టినరోజు, వివాహ వార్షికోత్సవం రోజున ప్రత్యేక సెలవు మంజూరు చేయాలని ఉత్తర్వులు జారీ చేశారు.పోలీసులు విధుల్లో తీవ్ర ఒత్తిడిలో పనిచేస్తూ వ్యక్తిగత జీవితానికి సమయం కేటాయించలేకపోతున్నారని గుర్తించిన డీజీపీ, వారి మానసిక ఉల్లాసం, కుటుంబ బంధాలు బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొన్నారు. కుటుంబ సభ్యులతో ముఖ్యమైన సందర్భాలను ఆనందంగా గడిపే అవకాశాన్ని కల్పించడమే లక్ష్యమన్నారు. అత్యవసర పరిస్థితులు మినహా అన్ని యూనిట్ అధికారులు సంబంధిత సిబ్బందికి సెలవులు మంజూరు చేయాలని ఆదేశించారు. సరైన ఆధారాలు, ముందస్తు దరఖాస్తు ఆధారంగా ఈ సెలవులు మంజూరు చేయనున్నట్లు స్పష్టం చేశారు. డీజీపీ తీసుకున్న ఈ నిర్ణయంపై పోలీసు సిబ్బందిలో ఆనందం వ్యక్తమవుతోంది. తెలంగాణ పోలీసు శాఖలో ఇది మరో సంక్షేమ చర్యగా నిలిచే అవకాశం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి..!రాష్ట్ర పోలీస్ బాస్ తీసుకున్న నిర్ణయం పట్ల పోలీస్ శాఖలో ఎక్కడలేని ఆనంద పరవశాలు వెల్లువెత్తుతున్నాయి.శాఖా పరమైన నిర్ణయాలను ప్రజాసేవకు కట్టుబడి ఉండేలా కట్టుదిట్టం చేసిన రాష్ట్ర పోలీస్ బాస్ పోలీస్ శాఖలో మరో ఆనందకరమైన తీపి కబురును పోలీసులకు అందించడం శుభదాయకం.పుట్టినరోజు,వివాహ దినం రోజు ఆఫీసులకు సెలవులు కల్పించడం అనేది రాష్ట్ర పోలీస్ చరిత్రలో మొట్టమొదటి శుభ పరిణామం.ఇలాంటి ప్రతిష్టాత్మక నిర్ణయం వల్ల పోలీసులకు ప్రజా సేవ చేయాలని మరింత ఉత్సుకత పెరుగుతుంది.




# సతాయింపే సక్కదనమా

మొదటి పేజీ తరువాయి

దూరం చేయడం కోసం పెట్రోల్ డీజిల్ కొరతను సృష్టించారని ఇదంతా కేవలం ప్రభుత్వాలు కుట్రలో భాగమేనని తెలిపారు.వైద్య సదుపాయాల కోసం ప్రయాణాలు చేయాల్సిన ప్రజలు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని వాటన్నిటికీ ప్రభుత్వమే పూర్తి బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.పక్క రాష్ట్రాలలో మహారాష్ట్ర,మధ్యప్రదేశ్,కర్ణాటక,బీహార్,ఉత్తరప్రదేశ్ లాంటి రాష్ట్రాల్లో ఎక్కడ పెట్రోల్ డీజిల్ కొరతగా లేనిది కేవలం తెలుగు రాష్ట్రాల్లో మాత్రమే పెట్రోల్ డీజిల్ కొరతగా చూపెడుతూ ప్రయాణికులను వేధింపులకు గురి చేయడం ప్రభుత్వాలకే చెల్లుబాటు అవుతుందన్నారు.ఇరు రాష్ట్రాల రవాణా శాఖ మంత్రులకు,ప్రభుత్వ ఉన్నతాధికారులైన కమిషనర్లకు పెట్రోల్ డీజిల్ కొరతపై ఇప్పటివరకు అవగాహన లేకపోవడం తెలుగు రాష్ట్రాల్లో ప్రభుత్వాల పాలన ఏం చేస్తుందో ఉన్నతాధికారులకే అర్థం కావడం లేదన్నారు.ఇరు రాష్ట్రాల ప్రభుత్వాలు సమస్యలను సృష్టిస్తూ పరిష్కరిస్తామంటూ ప్రజలను ప్రయాణికులను మభ్యపెట్టడం ఒకింత బాధాకరమైన విషయమన్నారు.మరోవైపు మంత్రులు ఇరు రాష్ట్రాల్లో పెట్రోల్ డీజిల్ కొరత లేదని బహిరంగ ప్రకటనలు చేయడం ఎంతటి మొద్దుబారినతనమో ప్రజలు గమనించాలన్నారు.ఒకవైపు ప్రజలను ఇబ్బందుల పాలు చేసుకుంటూనే మరోవైపు తెలుగు రాష్ట్రాలలో పెట్రోల్ డీజిల్ కొరత లేదంటూ అసత్య ప్రచారాలను చేస్తున్నప్పుడు రాష్ట్రవ్యాప్తంగా కనీసం సోషల్ మీడియాలో చూసైనా పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరే జనం కనబడుతుండడం ప్రభుత్వ పెద్దలు ఎందుకు గమనించలేకపోతున్నారన్నారు. కనీసం ఉన్నతాధికారులకైన సమాచారం లేదనడం తెలుగు రాష్ట్రాల ప్రజలు ఏ విధంగా అర్థం చేసుకోవాలో ప్రభుత్వాలే తెలపాలన్నారు.ఇప్పటికీ కొన్ని పెట్రోల్ బంకులు తెరుచుకోకపోవడం కొన్నిచోట్ల పెట్రోల్ బంకులు మూత వేయబడడం మరికొన్ని చోట్ల అరకొర పెట్రోల్ లభ్యం అవుతుందని వాహనదారులు ఆశ పడుతుండడం పూర్తిగా ప్రభుత్వాల వైఫల్యమేన్నారు.అన్ని పెట్రోల్ బంకుల వద్ద డీజిల్ పంపులను లాకులు వేసుకున్నారని వాటి వల్ల పూర్తి అసౌకర్యమైన పరిస్థితులను కొనసాగిస్తున్నారని తెలుగు ప్రజలు ముక్తకంఠంతో మొత్తుకుంటున్నారని తెలిపారు.అత్యవసర ప్రయాణాలు కొనసాగించాల్సివున్న రవాణా దారులు దూర ప్రాంతాలు వెళుతూ డిజిల్ కొనుగోలను బ్లాక్ దందాలో కొంటున్నారని అలాంటి పరిస్థితులు ఉన్నపాటుగా తెలంగాణలో ఏర్పడడం విచారకరమన్నారు.అత్యవసర పరిస్థితుల్లో ప్రజలకు కావలసిన పెట్రోల్ డీజిల్ లను ముందస్తుగానే నిలువ చేసుకునే వెసులుబాటు తెలుగు రాష్ట్రాలకు ఉన్నప్పటికిని కావాలనే ప్రభుత్వాలు ప్రజలను వేధింపులకు గురి చేస్తున్నాయని తీవ్రంగా హెచ్చరించారు.మొన్నటి వరకు తెలంగాణలో ఆర్టీసీ సమ్మె జరగగా రవాణా సౌకర్యాలకు తీవ్ర ఆటంకాలు సృష్టించబడి ప్రజలు అత్యవసరల ప్రయాణాలు చేయలేకపోయారని అంతలోపే రాష్ట్రంలో మరో విపత్తు ఏర్పడడం ప్రజలను మానసిక ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు.ప్రజల పట్ల అత్యంత సేవా భావంతో పనిచేయాల్సిన ప్రభుత్వాలు మండుటెండలో పెట్రోల్ బంకుల వద్ద బారులు తీరుతూ ఇబ్బంది పడుతున్న ప్రజలని కష్టాల్లోనికి నెట్టివేసి ఏం తెలియనట్లుగా చూస్తున్నారే తప్ప ప్రజల బాధల నుండి విముక్తిని కల్పిద్దామని ఆలోచించలేకపోతున్నారని అన్నారు.ప్రజల మేలు కోరుకునే ప్రభుత్వాలైతే సమస్యను ముందస్తుగానే పసిగడుతూ వాటిని ఉత్పన్నం కాకుండా చూసే వాళ్ళని ఇప్పటివరకు పెట్రోల్ డీజిల్ కొరత ప్రతి పెట్రోలు బంకుల్లో అలాగే కొనసాగుతుందంటే ప్రభుత్వాలకు ప్రజలపై పట్టింపు లేదనేది స్పష్టంగా తెలిసిపోతుందన్నారు. అకస్మాత్తుగా విపత్తులు ఏర్పడడం తెలుగు రాష్ట్రాల్లో కొత్తగా చూస్తున్నామని ఏదైనా సమస్య ఉత్పన్నం కావాలంటే రోజుల తరబడి సమస్య కొనసాగుతూ దాని తీవ్రత కొనసాగుతూ చివరకు కొరతగా ఏర్పడే అవకాశం ఉంటుంది కానీ సోమవారం ఉదయం 4 గంటల నుండే పెట్రోల్ డీజిల్ తగ్గిపోవడం పెట్రోల్ బంకులు మూసి వేసుకుంటూ ఉండడం ప్రజలను తీవ్రమైన బాధల్లోనికి నెట్టివేసాయన్నారు.ఏసీ గదుల్లో కూర్చొని రాజకీయాలు ఆడడం అంటే ఇదేనేమో అన్నారు.పెట్రోల్ డీజిల్ కొరత గురించి తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి ఉన్న పాటుగా స్పందించి కొరత విషయమై క్షేత్రస్థాయి సమాచారాన్ని లాగుతూ పెట్రోల్ బంక్ యాజమాన్యాలపై ఘాటుగా స్పందిస్తూ హెచ్చరించగా ఆంధ్రప్రదేశ్ సీఎం ఇప్పటివరకు స్పందించకపోవడం వికారంగా ఉందన్నారు.కోట్ల మంది ప్రజలు ఇంతలా ఇబ్బంది పడుతుంటే పట్టింపు లేకుండా ప్రవర్తించడం అనేది ప్రభుత్వాలకు సరైనది కాదన్నారు.వాహనదారులు పడుతున్న ఇబ్బందులను పెట్రోల్ బంక్ దారులు పెడుతున్న ఇబ్బందులను ప్రభుత్వాలు పసిగట్టిన పసిగట్టకపోయిన ఉన్నపాటుగా ఏర్పడిన విపత్తు మాత్రం వాహనదారులను ఎక్కువగా ఇబ్బందులకు గురి చేస్తుందని తెలిపారు.సమస్య జఠిలం కాకముందే ప్రభుత్వాలు తగిన చర్యలు చేపట్టి సమస్యను పరిష్కరించాలని లేని పక్షాన వాహనదారులతోపాటు సాధారణ ప్రజలు కూడా పెద్ద ఎత్తున రోడ్ల పైన కెక్కి ధర్నాల నిర్వహించే ఆస్కారం ఉంటుందని ముందస్తుగా గుర్తు చేశారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ప్రజా సమస్యలను పరిష్కరించాలని ఏమాత్రం ఆసక్తి లేనప్పటికీ కనీసం తెలంగాణలోనైనా ప్రజల బాధలను వాహనదారుల ఇబ్బందులను ఉన్నపాటుగా గుర్తించి సమస్య పరిష్కారం పట్ల ప్రభుత్వం ప్రత్యేక చొరవ చూపాలని తెలిపారు.ఇంతటి విపత్తుకరమైన సమస్యపై ప్రభుత్వ పెద్దలు గాని ప్రభుత్వ అధికారులు గానీ ప్రభుత్వ నాయకులు గాని ఉన్నపాటుగా సమీక్ష నిర్వహించకపోవడం పలు ప్రాంతాలను పర్యవేక్షించకపోవడం గమనిస్తుంటే ప్రజల సమస్యలపై వాహనదారుల ఇబ్బందులపై ప్రభుత్వాలకు అభిమానం లేదన్నట్లుగా కనిపిస్తుందన్నారు.మొత్తం మీదుగా ఆర్టీసీ సమ్మెతో కొన్ని రోజులు పెట్రోల్ డీజిల్ కొరతతో మరిన్ని రోజులు వాహనదారులకు తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడుతున్నాయని మొత్తం మీదుగా ప్రయాణికులకు మరిన్ని కష్టాలు తెచ్చిపెడుతున్నాయన్నది మాత్రం సంపూర్ణ సత్యమన్నారు.

# ప్రజాస్వామ్య విలువలకు నూతన దిశ

**ప్రజా సమస్యలను ప్రభుత్వానికి చేరవేయడమే కీలకం.**
**జర్నలిస్టులు ప్రభుత్వానికి మధ్య వారాదులు.**
**ఐ అండ్ పిఆర్ కమిషనర్ ను హృదయపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల చైర్మన్**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

తెలంగాణరాష్ట్ర సమాచార ప్రజా సంబంధాల విలువలు పెంపొందించబడాలని డాక్టర్ బరిగెల శివ ఆశాభావం వ్యక్తం చేశారు.సోమవారం కమిషనర్‌ను కలిసిన జై భీం టీవీ చైర్మన్ తెలంగాణ రాష్ట్ర సమాచార ప్రజాసంబంధాల శాఖ (ఐఅండ్‌పిఆర్) నూతన కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించిన ముకుంద రెడ్డి ఐఏఎస్ గారిని కమిషనర్ కార్యాలయంలో జై భీం టీవీ ఫౌండర్ ఞ చైర్మన్ డాక్టర్ బరిగెల శివ మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మాట్లాడుతూ ప్రజలకు నిజమైన సమాచారం,సమాజానికి మార్గదర్శకమైన సందేశాలు అందించడం ప్రతి మీడియా సంస్థ బాధ్యత అని పేర్కొన్నారు. ముఖ్యంగా పీడిత వర్గాల స్వరాన్ని వినిపించే వేదికల అవసరం ఈ కాలంలో మరింత పెరిగిందని అన్నారు.తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి, పారదర్శక పాలన, సామాజిక న్యాయం లక్ష్యాల సాధనలో సమాచార, ప్రజాసంబంధాల శాఖ కీలక పాత్ర పోషిస్తుందని, ఆ దిశగా కమిషనర్ ముకుంద రెడ్డి నాయకత్వం ప్రజలకు ఉపయోగకరంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా ముకుంద రెడ్డి ఐఏఎస్ మాట్లాడుతూ ప్రభుత్వ విధానాలు ప్రజలకు చేరే విధంగా మీడియా సంస్థల సహకారం అత్యంత కీలకమని, నిజాయితీతో పనిచేసే మీడియాతో కలిసి ముందుకు సాగేందుకు తాము ఎల్లప్పుడూ సిద్ధంగా ఉన్నామని తెలిపారు. స్నేహపూర్వక వాతావరణంలో జరిగిన ఈ భేటీలో భవిష్యత్తులో ప్రజా ప్రయోజనాల కోసం పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఇరువర్గాలు



ఆకాంక్ష వ్యక్తం చేశాయి."సమాచారం ప్రజలకు శక్తి... ఆ శక్తిని సమాజ మార్పు కోసం వినియోగించడం మనందరి బాధ్యత" అనే సందేశంతో ఈ భేటీ ప్రత్యేకత సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్ట్ శ్రీనివాస్ అన్న, చారి తదితరులు పాలొగొన్నారు

# డీజీపీగా పదోన్నతి ప్రజాసేవకోసమే

**పోలీస్ శాఖలో అత్యున్నత హోదా కలిగిన పదోన్నతి పొందుకున్న మహేష్ భగవత్ ఐపీఎస్.**
**లా అండ్ ఆర్డర్‌కు తగిన న్యాయం చేస్తున్నారు.**
**రాష్ట్ర పోలీస్ శాఖ శాంతిభద్రతల విషయంలో ప్రత్యేక కర్తవ్యాన్ని బలపరుస్తున్నారు**
**డీజీపీగా పదోన్నతి పొందిన మహేష్ భగవత్ ఐపీఎస్ ను కొనియాడిన జై భీమ్ సంస్థల చైర్మన్.**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

అడిషనల్ డీజీపీ (లా అండ్ ఆర్డర్)గా బాధ్యతలు నిర్వర్తించి డీజీపీగా ప్రమోషన్ పొందిన సందర్భంగా మహేష్ భగవత్ ని డీజీపీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసిన జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్ డాక్టర్ బరిగెల శివ ఈ సందర్భంగా ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, రాష్ట్రంలో శాంతి భద్రతల పరిరక్షణలో ఆయన పాత్ర ప్రశంసనీయం అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజల నమ్మకాన్ని నిలబెట్టే విధంగా సేవలు అందించాలని ఆకాంక్షించారు.పదోన్నతి అనేది ప్రజాసేవలో భాగమేనంటూ తెలుపుతూనే మహేష్ భగవత్ లాంటి సీనియర్ ఐపీఎస్ అధికారి రాష్ట్ర శాంతి భద్రతల విషయంలో రాజీలేని పాటుపడుతున్నారని మనస్ఫూర్తిగా అభినందించారు.



# బాల పంచాయతీ ద్వారా సురక్షిత గ్రామాల నిర్మాణం: డిసిపి ధార కవిత





**వరంగల్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

బాల పంచాయతీ కార్యక్రమాల ద్వారా గ్రామాల్లో బాలబాలికల భద్రతను బలోపేతం చేయడంతో పాటు సురక్షిత గ్రామాల నిర్మాణం సాధ్యమవుతుందని వరంగల్ పోలీస్ కమిషనరేట్ సెంట్రల్ జోన్ డిసిపి ధార కవిత తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో అమలవుతున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న బాలల భద్రత వారోత్సవాల సందర్భంగా సంగం మండలం తీగరాజపల్లి గ్రామంలో బాల పంచాయతీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోపాల్ అధ్యక్షతన తెలంగాణ పోలీస్ విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో, మై ఛాయస్ ఫౌండేషన్ మరియు యంగిస్తాన్ స్వచ్ఛంద సంస్థల సహకారంతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డిసిపి ధార కవిత మాట్లాడుతూ, బాల పంచాయతీ ద్వారా గ్రామంలోని 15 మంది బాలబాలికలను ఎంపిక చేసి చైల్డ్ పార్లమెంట్ రూపంలో ఏర్పాటుచేస్తారని తెలిపారు. ఈ బాల ప్రతినిధులు భవిష్యత్తులో గ్రామ అభివృద్ధి, పిల్లల భద్రత, వారి హక్కులు వంటి అంశాలపై నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని గ్రామ సమస్యలను గుర్తించి పరిష్కార దిశగా కృషి చేస్తారని వివరించారు. బాల పంచాయతీ ప్రతినిధులు సూచించే సమస్యలు, పరిష్కార మార్గాలను పోలీసు మరియు ఇతర ప్రభుత్వ శాఖలు పరిగణనలోకి తీసుకోవాలని ఆమె సూచించారు. బాలల అభివృద్ధికి ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా తల్లిదండ్రులు సంపూర్ణ సహకారం అందించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో విశిష్ట అతిథిగా పాల్గొన్న జిల్లా రెవెన్యూ అధికారి విజయలక్ష్మి మాట్లాడుతూ, బాలల భద్రత మరియు సంక్షేమం కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ బాల పంచాయతీ కార్యక్రమాన్ని తెలంగాణలో పైలట్ ప్రాజెక్టుగా తీగరాజపల్లి గ్రామంలో ప్రారంభించారని తెలిపారు. రెండు నెలల తరువాత బాలలు గుర్తించిన సమస్యల పరిష్కారంపై సమీక్ష సమావేశం నిర్వహించాలని సూచించారు. ఈ సందర్భంగా మై ఛాయస్ ఫౌండేషన్ స్టేట్ కోఆర్డినేటర్లు జన్ను క్రాంతి, ఎర్ర శ్రీకాంత్ పిల్లలకు విజన్ డాక్యుమెంట్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మామునూరు ఏసిపి వెంకటేష్, పార్వతగిరి సీఐ రాజగోపాల్, ఏహెచ్‌టీయూ ఇన్స్పెక్టర్ జే. శ్యాంసుందర్, షీ టీమ్స్ సీఐ సుజాత, భరోసా సీఐ సువర్ణ, ఎస్ఐ ప్రవీణ్, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, ఎఫ్ఎం సాంఘిక సేవా సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ సిస్టర్ సహాయ, కోఆర్డినేటర్ బత్తుల కరుణ, డీఎల్పీవో వేదవతి, ఎంపీవో హర్షిత్, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ వసుధతో పాటు ఇతర అధికారులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి






**పోలీసులు అవగాహన కార్యక్రమం**

**వరంగల్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచనల మేరకు "చైల్డ్ సేఫ్టీ, సే నో టు డ్రగ్స్" అంశంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం 27-04-2026 నుండి 02-05-2026 వరకు వారం రోజుల పాటు కొనసాగనుంది. మడికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ మాట్లాడుతూ, పిల్లలు, విద్యార్థులు మరియు యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని మత్తు పదార్థాలకు దూరంగా ఉండాల్సిన అవసరాన్ని వివరించారు. డ్రగ్స్ వాడకం వల్ల ఆరోగ్యపరంగా, సామాజికంగా తీవ్రమైన నష్టాలు మాత్రమే ఉంటాయని, ఎటువంటి ప్రయోజనాలు లేవని స్పష్టం చేశారు. తెలంగాణ పోలీస్ డీజీపీ శివధర్ రెడ్డి ఆదేశాల మేరకు, వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ ఆధ్వర్యంలో, సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత మార్గదర్శకత్వంలో, ఏసీపీ కాజీపేట్ పింగళి ప్రశాంత్ రెడ్డి పర్యవేక్షణలో ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు పిల్లలను శారీరకంగా కష్టపడే పనులకు లేదా ప్రమాదకరమైన పరిశ్రమల్లో పనిచేయించకూడదని తెలిపారు. ప్రతి చిన్నారికి గౌరవప్రదంగా జీవించే హక్కు ఉందని, వారి భద్రతకు ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అవలంబించాలని పోలీసులు పిలుపునిచ్చారు.

# విధుల్లో చేరిన ట్రైనీ ఐఏఎస్ సాయి శివాని

**హన్మకొండ, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



హనుమకొండ జిల్లాకు శిక్షణలో భాగంగా నియమితులైన ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సోమవారం జిల్లా కలెక్టరేట్‌లో విధుల్లో చేరారు. ఆమె రాకతో కలెక్టరేట్‌లో ఉత్సాహభరిత వాతావరణం నెలకొంది. విధుల్లో చేరిన అనంతరం జిల్లా పరిపాలనాధికారులు, విభాగాధిపతులు సాయి శివానిని మర్యాదపూర్వకంగా కలిసి స్వాగతం పలుకుతూ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జిల్లా పరిపాలనలో కొనసాగుతున్న కార్యక్రమాలు, ముఖ్య అభివృద్ధి ప్రణాళికలు, ప్రజా సమస్యల పరిష్కార విధానాలపై అధికారులు ఆమెకు సంక్షిప్త అవగాహన కల్పించారు. శిక్షణా కాలంలో భాగంగా సాయి శివాని జిల్లాలోని వివిధ శాఖల పనితీరును సమగ్రంగా అధ్యయనం చేయనున్నారు. ముఖ్యంగా రెవెన్యూ, గ్రామీణాభివృద్ధి, వ్యవసాయం, పంచాయతీరాజ్, సంక్షేమ పథకాలు, ఆరోగ్యం, విద్య తదితర కీలక విభాగాల్లో జరుగుతున్న కార్యక్రమాలను ప్రత్యక్షంగా పరిశీలించి ప్రాయోగిక అనుభవాన్ని సంతరించుకోనున్నారు. అలాగే, ప్రజలతో ప్రత్యక్షంగా మమేకమై వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ పథకాల అమలులో ఉన్న సవాళ్లను గుర్తించడం, సమర్థవంతమైన పరిపాలనకు అవసరమైన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవడం ఈ శిక్షణ ప్రధాన లక్ష్యంగా ఉండనుంది. జిల్లాలో అమలవుతున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాల పురోగతిని సమీక్షించడంతో పాటు, గ్రామాలు, మండల స్థాయి కార్యాలయాలను సందర్శించి స్థానిక పరిస్థితులను అర్థం చేసుకోవాలని సాయి శివాని భావిస్తున్నట్లు సమాచారం. ఆమె శిక్షణ ద్వారా సంపాదించే అనుభవం భవిష్యత్తులో సమర్థవంతమైన ప్రజా సేవకు దోహదం చేస్తుందని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది ఆమెకు పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ట్రైనీ ఐఏఎస్ అధికారి సాయి శివాని సేవలతో జిల్లా పరిపాలన మరింత చురుకుదనం సంతరించుకుంటుందని భావిస్తున్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో పలువురికి జైలు శిక్ష

**వరంగల్, 27 ఏప్రిల్ 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ నగరంలో ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో డ్రంక్ అండ్ డ్రైవ్, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపిన పలువురిపై కేసులు నమోదు చేశారు. కాజీపేట ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన వ్యక్తులను గుర్తించి అదుపులోకి తీసుకున్నారు. వీరిలో ముగ్గురు వ్యక్తులు మోతాదుకు మించి మద్యం సేవించి వాహనాలు నడిపినట్లు తేలడంతో, వారిని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరిచారు. విచారణ అనంతరం న్యాయమూర్తి వారికి రెండు రోజుల జైలు శిక్ష విధించగా, అనంతరం హుజురాబాద్ సబ్ జైలుకు తరలించారు. అదేవిధంగా వరంగల్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఇద్దరికి కోర్టు రూ.3,000 చొప్పున జరిమానా విధించింది. ఇక డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో పట్టుబడ్డ 21 మందికి కలిపి రూ.37,000 జరిమానా విధించినట్లు పోలీసులు తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపవద్దని పోలీసులు ప్రజలను హెచ్చరించారు.




# కేయూలో పొలిటికల్ సైన్స్ విభాగానికి డా. జి. కృష్ణయ్య హెచ్ఓడీగా నియామకం




**హన్మకొండ, 27 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయంలోని పొలిటికల్ సైన్స్ విభాగానికి నూతన విభాగాధిపతిగా డాక్టర్ జి. కృష్ణయ్య నియమితులయ్యారు. వైస్ ఛాన్సలర్ ఆచార్య కే. ప్రతాప్ రెడ్డి ఆదేశాల మేరకు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం రెండేళ్ల కాలానికి సంబంధించి అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. డా. కృష్ణయ్య, ప్రస్తుత విభాగాధిపతి సంకేనేని నుండి బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఆయన పాఠ్య ప్రణాళిక అధ్యక్షులుగా కూడా కొనసాగుతున్నారు. సుమారు 22 సంవత్సరాల బోధనా అనుభవం కలిగిన డా. కృష్ణయ్య రెండు పుస్తకాలను రచించడంతో పాటు, ప్రతిష్టాత్మక జర్నల్స్‌లో 35 పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. వివిధ విశ్వవిద్యాలయాలకు కోర్స్ రైటర్‌గా కూడా సేవలందించారు. 1998-99 విద్యాసంవత్సరంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజీలో బోధన ప్రారంభించిన ఆయన, అనంతరం యూనివర్సిటీ పోస్ట్ గ్రాడ్యుయేట్ కాలేజ్, సుబేదారిలో సేవలందించారు. ప్రస్తుతం కాకతీయ విశ్వవిద్యాలయం యూనివర్సిటీ కాలేజ్లో విధులు నిర్వహిస్తున్నారు. గతంలో యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కాలేజ్, సుబేదారిలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్‌గా, అలాగే విశ్వవిద్యాలయ హాస్టల్స్‌కు జాయింట్ డైరెక్టర్‌గా బాధ్యతలు నిర్వర్తించారు. ఈ సందర్భంగా బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డా. కృష్ణయ్యకు అభినందనలు తెలిపారు.

# ప్రజావాణిలో 153 దరఖాస్తులు స్వీకరణ - త్వరిత పరిష్కారానికి ఆదేశాలు






**వరంగల్ 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశాల మేరకు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఈ సందర్భంగా మొత్తం 153 దరఖాస్తులు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీ) వై.వి. గణేష్, జడ్పీ సీఈఓ రామ్ రెడ్డి, వరంగల్ ఆర్డీవో సుమ, డిఆర్‌డిఓ నాగ పద్మజ, డిపిఓ కల్పన, డీఎంఅండ్‌హెచ్ఓ సాంబశివరావు తదితరులు పాల్గొని ప్రజల నుంచి వచ్చిన వినతిపత్రాలను స్వీకరించారు. విభాగాల వారీగా పరిశీలిస్తే, రెవెన్యూ శాఖకు 59, పీడీ హౌసింగ్‌కు 11, జీడబ్ల్యూఎంసీకి 33 దరఖాస్తులు రాగా, ఇతర శాఖలకు సంబంధించిన 50 దరఖాస్తులు వచ్చినట్లు అదనపు కలెక్టర్ తెలిపారు. అందిన ప్రతి దరఖాస్తును సంబంధిత శాఖలకు ఎండార్స్ చేస్తూ, వాటిని సమగ్రంగా పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అధికారులను ఆయన ఆదేశించారు. ప్రజల సమస్యలను ఆలస్యం చేయకుండా పరిష్కరించేందుకు అధికారులు బాధ్యతతో వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొనగా, పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలను వినిపించారు.

# కాజీపేటలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులు అరెస్టు

**కాజీపేట, 27 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్)**

కాజీపేట రైల్వే స్టేషన్ పరిసర ప్రాంతాల్లో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను కాజీపేట పోలీసులు సోమవారం సాయంత్రం అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.5,00విలువైన 100 గ్రాముల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం... కాజీపేట సబ్-ఇన్స్పెక్టర్ బి. శివ నేతృత్వంలోని బృందం సాయంత్రం 5:30 గంటల సమయంలో లోకల్ బస్ స్టాండ్ ప్రాంతంలో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఇద్దరు వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించారు. పోలీసులు గమనించగానే వారు పారిపోవడానికి ప్రయత్నించగా వెంటాడి అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద ప్లాస్టిక్ కవర్‌లో నిల్వ ఉంచిన గంజాయి లభ్యమైంది. అరెస్టైన వారిని కందుకూరి వివేక్ (25), వరంగల్ పోచమ్మ మైదాన్ నివాసి, పల్లబోయిన కుమారస్వామిగా గుర్తించారు. విచారణలో భాగంగా... కుమారస్వామి ప్రోద్బలంతో మహారాష్ట్రలోని చంద్రాపూర్ నుంచి తక్కువ ధరకు గంజాయి తెప్పించి కాజీపేటలో కూలీలకు అధిక ధరకు విక్రయించేందుకు ప్రణాళిక రచించినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై నిందితులపై ఎన్.డి.పి.ఎస్ చట్టం కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. మత్తు పదార్థాల విక్రయం, రవాణా వంటి అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని స్టేషన్ హౌస్ ఆఫీసర్ హెచ్చరించారు. ఈ ఆపరేషన్‌లో ఎస్ఐ బి. శివతో పాటు హెడ్ కానిస్టేబుల్ సుదర్శన్, కానిస్టేబుళు క్రాంతి, వినయ్, డ్రైవర్ ఆనంద్ పాల్గొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# మక్కల కొనుగోలు కేంద్రం సందర్శన





### కొనుగోళ్లు వేగవంతం చేయాలని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశం

**వరంగల్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

నెక్కొండ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మక్కల కొనుగోలు కేంద్రాన్ని నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సందర్శించి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఆర్డీవో ఉమారాణి, డీసీవో నీరజ, ఎమ్మార్వో రాజ్‌కుమార్, మార్కెటింగ్ శాఖ అధికారిణి సురేఖ, మార్కెట్ సెక్రటరీ కృష్ణ మినన్ రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మక్కల కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మక్కల సేకరణ, తూకం, నిల్వ, రవాణా ప్రక్రియలు పారదర్శకంగా, సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కేంద్రంలో ఉన్న ఏర్పాట్లు, నిల్వ సదుపాయాలను పరిశీలించిన ఆయన రైతులతో మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించి, పంట విక్రయ ప్రక్రియను సులభతరం చేయాలని అధికారులను కోరారు. రైతులకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించి, కొనుగోళ్లు నిరంతరాయంగా సాగేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు మెరుగైన సేవలందించేందుకు ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలు సిద్ధం: ఎస్ఈ బిక్షపతి

**ములుగు, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



రైతులకు నాణ్యమైన, అంతరాయం లేని విద్యుత్ సరఫరా అందించడమే లక్ష్యంగా ఉత్తర తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ (ఎన్పీడీసీఎల్) డిపార్టుమెంట్ ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను అందుబాటులో ఉంచినట్లు ములుగు సర్కిల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ బి. బిక్షపతి తెలిపారు. సోమవారం విడుదల చేసిన ప్రకటనలో ఆయన మాట్లాడుతూ, సర్కిల్ పరిధిలో మొత్తం ఐదు డిపార్టుమెంట్ వాహనాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి వాహనానికి జీపీఎస్ ట్రాకింగ్ సదుపాయం కల్పించామని, దీని ద్వారా వాహనాల కదలికలను నిరంతరం పర్యవేక్షిస్తూ రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్వరితగతిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ప్రతి డివిజన్, సబ్‌డివిజన్ పరిధిలో ట్రాన్స్‌ఫార్మర్ వాహనాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఎక్కడైనా ట్రాన్స్‌ఫార్మర్ కాలిపోతే లేదా దెబ్బతింటే, సంబంధిత అధికారులకు సమాచారం అందిన వెంటనే డిపార్టుమెంట్ వాహనం ద్వారా తరలింపు చర్యలను 100 శాతం అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. వ్యవసాయ రంగానికి విద్యుత్ సరఫరా అత్యంత ప్రాధాన్యమని, ముఖ్యంగా సాగు సీజన్‌లో రైతులకు అంతరాయం లేకుండా సేవలు అందించేందుకు ఈ వాహనాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని చెప్పారు. ట్రాన్స్‌ఫార్మర్ సమస్యలు తలెత్తిన సందర్భాల్లో ఆలస్యం లేకుండా మరమ్మత్తులు చేయడం లేదా ప్రత్యామ్నాయ ట్రాన్స్‌ఫార్మర్‌ను అమర్చడం వీటి ద్వారా సాధ్యమవుతుందని వివరించారు. సర్కిల్ పరిధిలో ఎక్కడైనా సమస్య వచ్చిన వెంటనే స్పందించి, తక్షణ పరిష్కారం అందించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులు విద్యుత్ సంబంధిత సమస్యలు ఎదురైనప్పుడు వెంటనే సమీప విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా, ఎట్టి పరిస్థితుల్లోనూ రైతులు స్వయంగా ట్రాన్స్‌ఫార్మర్ లేదా విద్యుత్ పరికరాలను తాకరాదని హెచ్చరించారు. ఎలాంటి సమస్యలైనా తలెత్తిన వెంటనే 1912 హెల్ప్‌లైన్‌కు ఫోన్ చేసి ఫిర్యాదు చేస్తే తక్షణమే స్పందించి సేవలు అందిస్తామని తెలిపారు. రైతులకు మెరుగైన సేవలు అందించడం ఎన్పీడీసీఎల్ ప్రధాన లక్ష్యమని, ప్రతి ఉద్యోగి బాధ్యతతో పనిచేసి రైతుల ఆదరణ పొందాలని ఎస్ఈ బిక్షపతి పిలుపునిచ్చారు.

## ఉపముఖ్యమంత్రి సీపీఆర్ఓ మారబోయిన మధుసూదన్ కన్నుమూత

**హైద్రాబాద్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



ఉపముఖ్యమంత్రి కార్యాలయంలో చీఫ్ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్‌గా బాధ్యతలు నిర్వహిస్తున్న మారబోయిన మధుసూదన్ గుండెపోటుతో సోమవారం మరణించారు. ఈ విషాద వార్తతో జర్నలిజం వర్గాలు మరియు ప్రభుత్వ వర్గాల్లో తీవ్ర విషాదం నెలకొంది. సోమవారం మధ్యాహ్నం ఛాతినొప్పితో బాధపడుతున్న ఆయనను మొదట స్థానిక ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో సమీపంలోని అపోలో స్పెక్ట్రా ఆసుపత్రికి మార్చారు. చికిత్స పొందుతున్న సమయంలో కార్డియాక్ అరెస్టు సంభవించగా, వైద్యులు తీవ్రంగా ప్రయత్నించినప్పటికీ ప్రాణాలను కాపాడలేకపోయారు. మధుసూదన్ గతంలో ప్రముఖ పత్రిక సంస్థల్లో సీనియర్ జర్నలిస్టుగా కీలక బాధ్యతలు నిర్వహించారు. నిష్పక్షపాతంగా, నిబద్ధతతో పనిచేసే పాత్రికేయుడిగా ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. మధుసూదన్ మరణంపై ఉపముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. నిజాయితీ గల పాత్రికేయుడిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. వృత్తిపట్ల అంకితభావంతో పనిచేసిన వ్యక్తిగా ఆయనను గుర్తుచేసుకున్నారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబానికి మనోధైర్యం కలగాలని, ప్రభుత్వం తరపున అండగా ఉంటామని తెలిపారు.

# గ్రంథాలయాలు.. విజ్ఞాన నిలయాలు

### గ్రంథాలయన్ని ప్రారంభించిన సర్పంచ్ రఘువంశీ గౌడ్

**ఐనవోలు : (జై భీమ్ న్యూస్)**




గ్రంథాలయాలు.. విజ్ఞాన భాండాగారాలు అని, వీటిని సద్వినియోగం చేసుకోవాలని స్థానిక సర్పంచ్ గడ్డం రఘువంశీ గౌడ్ అన్నారు. సోమవారం ఐనవోలు మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఐనవోలు ఉద్యోగుల సంఘం వారి సహకారంతో గ్రంథాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న నిరుద్యోగ యువత,గ్రామ ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో ఉద్యోగరీత్యా మందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యే అభ్యర్థులకు మంచి వేదికలుగా నిలుస్తున్నాయన్నారు. మొబైల్ ఫోన్‌లను పకన పెట్టి పుస్తక పఠనం చేస్తే మంచి జ్ఞానం వస్తుందన్నారు. గ్రంథాలయాల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్మద,ఎంపీఓ రఘుపతి రెడ్డి,ఆర్ ఐ రాణి,ఏపీవో కుమారస్వామి,గ్రామ ఉపసర్పంచ్ బరిగల భాస్కర్,వార్డు సభ్యులు నరిగె రాజేష్, బరిగల భరత్, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## అథాని బెన్నిపేట మరుగుదొడ్డి శుభ్రంగా లేక తీవ్ర ఇబ్బందులు

### మహిళలకు టాయిలెట్ లేకపోగా, వాతావరణం దుర్గంధభరితంగా ఉంది!



**అథాని జై భీమ్ న్యూస్ :**

"స్వచ్ఛ భారత్" నినాదాల నడుమ, అథాని పట్టణానికి గుండెకాయ వంటి బెన్నిపేట శివనాగి కాంప్లెక్స్ వెనుక ఉన్న మరుగుదొడ్డి పరిస్థితి దయనీయంగా తయారైంది. జీ-మార్ట్‌కు ఎదురుగా ఉన్న ఈ ప్రాంతంలో మరుగుదొడ్డి నిర్మాణం సగం మాత్రమే పూర్తయింది, దీంతో ప్రజలు, వ్యాపారులు రోజూ నరకయాతన అనుభవిస్తున్నారు.

**మహిళల సమస్యలను ఎవరు వింటున్నారు?**

రాష్ట్ర ప్రభుత్వ గ్యారెంటీ పథకాల ఆర్భాటం మధ్య, మహిళలకు అత్యవసరమైన మరుగుదొడ్డి సౌకర్యం ఇక్కడ లేనట్లు కనిపిస్తోంది. "మహిళలను గౌరవిస్తామని చెప్పుకునే ప్రభుత్వానికి ఇక్కడి మరుగుదొడ్డి అవసరం కనిపించడం లేదా?" అని ప్రజలు ఆగ్రహంగా ప్రశ్నిస్తున్నారు. వ్యాపారం కోసం సుదూర ప్రాంతాల నుంచి వచ్చే మహిళలు మరుగుదొడ్డి లేక తీవ్ర ఇబ్బందులు, కష్టాలను ఎదుర్కొంటున్నారు.

**దుర్గంధభరితమైన వాతావరణం: వ్యాధుల భయం**

అసంపూర్తిగా ఉన్న మరుగుదొడ్డి నిర్మాణం, సరైన నిర్వహణ లేకపోవడం వల్ల ఆ ప్రాంతమంతా దుర్వాసనతో నిండిపోయింది. ఈ దుర్వాసన కారణంగా వ్యాపారులు తమ దుకాణాల్లో కూర్చోలేకపోతున్నారు. అంతేకాకుండా, నిలిచిపోయిన నీరు, మురుగునీటి వల్ల మలేరియా, డెంగ్యూ వంటి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉంది. సంబంధిత అధికారులు ఈ విషయాన్ని చూసీచూడనట్లు వదిలేస్తున్నారని సామాజిక కార్యకర్త ప్రవీణ్ నాయక్ ఆరోపించారు.

**నిర్లక్ష్యం పరాకాష్ట**

మీడియాలో వార్తలు వస్తున్నప్పటికీ, మున్సిపాలిటీ, తాలూకా యంత్రాంగం మేల్కొనలేదు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి కోట్లాది రూపాయల నిధులు అందుకున్నా, ఈ మరుగుదొడ్డి నిర్మాణం ఏమాత్రం పూర్తి కాకపోవడం ప్రజా సమస్యగా మారింది. ఎన్నికల సమయంలో ఓట్లు అడగడానికి వచ్చే ప్రజాప్రతినిధులు కనీసం చుట్టుపక్కల చూడరని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**తక్షణ చర్యలు:**

స్థానిక ఎమ్మెల్యేలు, జిల్లా ఇన్‌చార్జి మంత్రులు, మున్సిపాలిటీ అధికారులు వెంటనే ఆ ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించాలి. నిలిచిపోయిన మరుగుదొడ్ల పనులను త్వరగా పూర్తి చేసి, మహిళలకు ప్రత్యేక మరుగుదొడ్లను ఏర్పాటు చేయాలి. లేకపోతే, వ్యాధులు మరియు అనారోగ్యాలకు నేరుగా పరిపాలన యంత్రాంగమే బాధ్యత వహించాల్సి ఉంటుంది.

## జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతలు లేకుండా పకడ్బందీ ఏర్పాట్లు

**మహబూబాబాద్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**



జిల్లాలో పెట్రోల్, డీజిల్ కొరతలు తలెత్తకుండా జిల్లా యంత్రాంగం పకడ్బందీ చర్యలు చేపడుతున్నట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి జె. రమేష్ తెలిపారు. ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. సంబంధిత పెట్రోల్, డీజిల్ ఏజెన్సీలు మరియు ఆయిల్ కంపెనీల ప్రతినిధులతో పాటు ఎంఎస్ఓలతో సమన్వయం చేస్తూ అవసరమైన ఇంధన నిల్వలను సమకూర్చుతున్నామని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడా ఇంధన కొరత లేకుండా సరఫరా నిరంతరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు సోమవారం సాయంత్రం విడుదల చేసిన ప్రకటనలో ఆయన ఈ వివరాలు వెల్లడించారు.

## ఎన్నో త్యాగాలు, కష్టాలు, నిరంతర పోరాటాలతో రాష్ట్రాన్ని సాధించాం

### హసన్‌పర్తిలో ఘనంగా బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం - బండి రజనీ కుమార్

**హనుమకొండ జిల్లా/హసన్‌పర్తి, ఏప్రిల్ 27, 2026 (జై భీమ్ న్యూస్):**




హసన్‌పర్తి మండల కేంద్రంలో భారత రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించామని మండల పార్టీ అధ్యక్షుడు డాక్టర్ బండి రజనీ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి కార్యకర్తలతో కలిసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డా.బండి రజనీ కుమార్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా పుట్టిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నో త్యాగాలు, కష్టాలు, నిరంతర పోరాటాల ఫలితంగా రాష్ట్రాన్ని సాధించిందన్నారు. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చేందుకు పార్టీ నిరంతరం కృషి చేసిందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత అభివృద్ధి మరియు సంక్షేమ కార్యక్రమాలతో ప్రతి వర్గానికీ చేరువైందని తెలిపారు. బంగారు తెలంగాణ' లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన పథకాలు రాష్ట్రాన్ని దేశానికి ఆదర్శంగా నిలిపాయి. ఈ విజయాల వెనుక కే. చంద్రశేఖర్ రావు దూరదృష్టి, నాయకత్వం కీలక పాత్ర పోషించాయి, అని ఆయన పేర్కొన్నారు. మండలంలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలందరూ సమిష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో కూడా పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి మరింత బలంగా నిలబడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ చైర్మన్ జక్కు రమేష్ గౌడ్, సీతంపేట సర్పంచ్ రమ్య భగవాన్ రెడ్డి, సమ్మయ్య, సురేష్, హేమంత్, రాజేష్, మాజీ ఎంపీటీసీ రజిత, చేరాలు సురేష్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు. పార్టీ నినాదాలు, జెండా ఆవిష్కరణతో కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో కొనసాగింది.



# అనంతసాగర్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాలకు చెక్

### ఆధునిక జంక్షన్ నిర్మాణానికి శ్రీకారం, క్షేత్రస్థాయిలో పరిశీలించిన కుడా చైర్మన్ తో ఎమ్మెల్యే

**హన్మకొండ, 27 ఏప్రిల్ 2027 (జై భీమ్ న్యూస్)**

హన్మకొండ--కరీంనగర్ జాతీయ రహదారిపై హసన్‌పర్తి మండలంలోని ఎస్సార్ కాలేజీ సమీపంలో ఉన్న అనంతసాగర్ క్రాస్ రోడ్డులో తరచూ జరుగుతున్న రోడ్డు ప్రమాదాలపై అధికారులు దృష్టి సారించారు. ఈ ప్రమాదాలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ఆధునిక సదుపాయాలతో కూడిన జంక్షన్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే కే.ఆర్ నాగరాజు ఈ సమస్యపై ప్రత్యేక చొరవ తీసుకుని, స్థానిక ప్రజలు మరియు వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను స్వయంగా పరిశీలించారు. ఎస్సార్ కాలేజీ వద్ద విద్యార్థుల అధిక రద్దీ, అనంతసాగర్ గ్రామం వైపు వెళ్లే వాహనాల భారీ రాకపోకల కారణంగా ఈ క్రాస్ రోడ్డులో ప్రమాదాలు తరచూ చోటుచేసుకుంటున్నాయని ఆయన గుర్తించారు. ముఖ్యంగా పీక్ అవర్స్ సమయంలో ట్రాఫిక్ తీవ్రంగా ఉండటం, సముచిత నియంత్రణ వ్యవస్థ లేకపోవడం వల్ల ప్రమాదాల ముప్పు మరింత పెరుగుతోందని తెలిపారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే నాగరాజు సమస్యను వరంగల్ కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి



ప్లానింగ్ ఆఫీసర్ అజిత్ రెడ్డి, ఇతర అధికారులతో కలిసి సంఘటనా స్థలాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పరిశీలన అనంతరం, వాహనాల రాకపోకలను శాస్త్రీయంగా క్రమబద్ధీకరించడంతో పాటు ప్రమాదాలను తగ్గించేందుకు ఆధునిక సాంకేతికతతో కూడిన జంక్షన్ నిర్మాణం అవసరమని అధికారులు నిర్ణయించారు. ఈ జంక్షన్‌లో ట్రాఫిక్ సిగ్నల్స్, స్పీడ్ కంట్రోల్ చర్యలు, స్పష్టమైన రోడ్డు మార్కింగ్స్, సేఫ్టీ బ్యారికేడ్లు, అవసరమైన హెచ్చరిక బోర్డులు వంటి సదుపాయాలను ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ప్రతిరోజూ వేలాది వాహనాలు ప్రయాణించే ఈ జాతీయ రహదారిపై విద్యార్థులు, స్థానిక ప్రజల భద్రతను అత్యంత ప్రాధాన్యతగా తీసుకుని ఈ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు కుడా చైర్మన్ తెలిపారు. జంక్షన్ నిర్మాణానికి సంబంధించి తక్షణమే డిజైన్లు సిద్ధం చేసి పనులు ప్రారంభించాలని ఆయన అధికారులను ఆదేశించారు. స్థానిక ప్రజలు ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ, చాలా కాలంగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం లభించిందని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, రెవెన్యూ అధికారులు, కుడా సిబ్బంది, గ్రామస్థులు పాల్గొన్నారు.

# అంబాల గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు

**ప్రజలకు తాగునీటి సౌకర్యం**






**హనుమకొండ జిల్లా / కమలాపూర్, 27 ఏప్రిల్ 2026 (జై భీమ్ న్యూస్):**

అంబాల గ్రామంలోని కమలాపూర్ క్రాసింగ్ వద్ద గ్రామ ప్రజలు, ప్రయాణికుల కోసం ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని ఘనంగా ప్రారంభించారు. తీవ్ర ఎండల నేపథ్యంలో తాగునీటి కొరతతో ఇబ్బందులు పడుతున్న ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ కుమ్మరి కుమారస్వామి ముఖ్య అతిథిగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామ ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించడం తమ బాధ్యత అని, ముఖ్యంగా వేసవి కాలంలో తాగునీటి సౌకర్యం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఉపసర్పంచ్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ, ఎండలు అధికంగా ఉన్న ఈ సమయంలో ప్రజలకు చల్లని తాగునీరు అందించడం ఎంతో ముఖ్యమని తెలిపారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రం ద్వారా ప్రయాణికులు, కార్మికులు, గ్రామస్థులు లాభపడతారని చెప్పారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజలకు మరింత సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మాజీ ఎంపీటీసీలు, గ్రామ పెద్దలు, కుల పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు. చలివేంద్రం ఏర్పాటు వల్ల తాగునీటి సౌకర్యం లభించడంతో గ్రామ ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.

# వికలాంగులకు త్రీ చక్ర వాహనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే నాయిని



**హన్మకొండ, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

హనుమకొండ జిల్లా బాలసముద్రంలో సోమవారం నిర్వహించిన కార్యక్రమంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి ఐదుగురు వికలాంగులకు త్రీ చక్ర మోటార్ వాహనాలను పంపిణీ చేశారు. ఈ వాహనాలను సీసీఆర్ నిధుల కింద ప్రత్యేకంగా అందజేశారు. లబ్ధిదారుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ చర్యల్లో భాగంగా ఈ పంపిణీ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ, వికలాంగులు, దివ్యాంగుల సంక్షేమం ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని స్పష్టం చేశారు. వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే కాకుండా, సమాజంలో గౌరవప్రదమైన స్థానం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ఉచితంగా సహాయక పరికరాలు అందించేందుకు ప్రత్యేక కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తున్నామని వివరించారు. ప్రస్తుతం అందజేస్తున్న త్రీ చక్ర వాహనాలు వికలాంగులకు స్వయం ఆధారిత జీవనం సాగించేందుకు కీలకంగా మారతాయని ఆయన అన్నారు. ఈ వాహనాల ద్వారా లబ్ధిదారులు తమ రోజువారీ పనులను స్వయంగా నిర్వహించుకోవడంతో పాటు ఉపాధి అవకాశాలను కూడా విస్తరించుకోగలరని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో స్పష్టమైన మార్పు తీసుకువస్తున్నాయని, ముఖ్యంగా దివ్యాంగులకు ఇది ఎంతో ఉపయుక్తంగా నిలుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. కార్యక్రమం సజావుగా సాగగా, లబ్ధిదారులు ప్రభుత్వం అందిస్తున్న సహాయానికి కృతజ్ఞతలు తెలిపారు.



# వరంగల్ ఎలక్ట్రికల్ ఎస్సీగా బాధ్యతలు స్వీకరించిన ఆనందంకు ఘన సన్మానం

**సేవలను ప్రశంసించిన డీబీఎఫ్ నేత రౌతు రమేష్**



**వరంగల్, 27 ఏప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ ఎలక్ట్రికల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఎస్సీ)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన అన్నిమల్లె ఆనందంకు దళిత బహుజన ఫ్రంట్ (డీబీఎఫ్) తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం నిర్వహించారు. సోమవారం ఆయన స్వగృహంలో జరిగిన ఈ కార్యక్రమంలో డీబీఎఫ్ నాయకులు పాల్గొని ఆనందాన్ని శాలువాతో సత్కరించి, మెమెంటోతో పాటు అంబేద్కర్ గ్రంథాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రౌతు రమేష్ కుమార్ మాట్లాడుతూ, ఆనందం గతంలో ములుగు ఎస్సీగా పనిచేసిన సమయంలో సమర్థవంతమైన సేవలు అందించి మంచి పేరు తెచ్చుకున్నారని తెలిపారు. ముఖ్యంగా మేడారం జాతర నిర్వహణలో ఆయన చేసిన కృషి విశేషమని కొనియాడారు. సుదీర్ఘంగా 40 సంవత్సరాలుగా ఎస్సీ, ఎస్టీ ఎలక్ట్రిసిటీ ఉద్యోగుల రాష్ట్ర స్థాయి బాధ్యతలు నిర్వహిస్తూ అనేకమంది కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో ఆనందం కీలక పాత్ర పోషించారని ఆయన గుర్తుచేశారు. ఇక ముందు కూడా కార్మికుల సంక్షేమం కోసం కృషి చేస్తూనే, వినియోగదారులకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ ఆలోచనలను మార్గదర్శకంగా తీసుకుని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాల హక్కుల పరిరక్షణకు కట్టుబడి పనిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీబీఎఫ్ నాయకులు ఆనందం సేవలను ప్రశంసిస్తూ, ఆయన కొత్త బాధ్యతల్లో మరింత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# కరీంనగర్ శ్రీచైతన్య కాలేజీలో దొంగతనం.. నిందితుడు అరెస్ట్

**కరీంనగర్ లోని శ్రీచైతన్య కాలేజీలో నిన్న తెల్లవారుజామున దొంగతనం**

**రూ. 5 లక్షల నగదు, బంగారు గొలుసు ఎత్తుకెళ్లిన బొద్దుల యుగేందర్**

**దొంగిలించిన డబ్బు, గొలుసును స్వాధీనం చేసుకున్న పోలీసులు**

**కరీంనగర్, జై భీమ్ న్యూస్**

కరీంనగర్ లోని మంకమ్మతోట ప్రాంతంలో ఉన్న శ్రీచైతన్య కాలేజీలో దొంగతనం జరిగింది. ఈ చోరీని పోలీసులు ఛేదించారు. జల్సాల కోసం దొంగతనాలకు అలవాటు పడి, విద్యా సంస్థలనే లక్ష్యంగా చేసుకుంటున్న పాత నేరస్తుడు బొద్దుల యుగేందర్‌ను కరీంనగర్ టూ టౌన్ పోలీసులు అరెస్ట్ చేశారు. కరీంనగర్ సీపీ గౌస్ ఆలం ఈ కేసు వివరాలను మీడియాకు వెల్లడించారు. ఏప్రిల్ 26వ తేదీ తెల్లవారుజామున మంకమ్మతోటలోని శ్రీ చైతన్య కాలేజీ ఆఫీసు తాళాలు పగులగొట్టిన నిందితుడు, బీరువాలో ఉన్న రూ. 5 లక్షల నగదు, ఒక బంగారు గొలుసును ఎత్తుకెళ్లాడు. దొంగిలించిన సొత్తును ఎవరికీ అనుమానం రాకుండా తన ఇంటి వెనుక ఉన్న కట్టెల కుప్పలో దాచిపెట్టాడు. పోలీసులు పక్కా సమాచారంతో నిందితుడిని అదుపులోకి తీసుకుని, దొంగిలించిన రూ. 5 లక్షల నగదును, 10 గ్రాముల బంగారు గొలుసును స్వాధీనం చేసుకున్నారు.

# కేయూ మహిళా ఇంజనీరింగ్ కాలేజీ క్యాడెట్‌కు ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్



**హన్మకొండ, 27 ఎప్రిల్ 2026(జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయ మహిళా ఇంజనీరింగ్ కాలేజీకి చెందిన ఎన్‌సీసీ క్యాడెట్ పాల్వాయి సాయి తేజు ప్రతిష్టాత్మకమైన సీడబ్ల్యూఎస్ బెస్ట్ క్యాడెట్ స్కాలర్‌షిప్ కు ఎంపికై రూ. 4,500 నగదు బహుమతిని అందుకున్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఎంపికైన ఐదు ఎన్‌సీసీ బెటాలియన్‌ల క్యాడెట్ల మధ్య జరిగిన పోటీలో సాయి తేజు అత్యుత్తమ ప్రతిభ కనబరిచారు. ఎన్‌సీసీ సబ్జెక్టులు, జనరల్ నాలెడ్జ్‌పై రాత పరీక్ష, డ్రిల్ స్క్వేర్ టెస్ట్ (డి.ఎస్.టి), ఫైరింగ్, వ్యక్తిగత ఇంటర్వ్యూ వంటి విభాగాల్లో ప్రతిభ చూపి ఈ గౌరవాన్ని సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కే. భిక్షాలు మాట్లాడుతూ, సాయి తేజు కృషి, క్రమశిక్షణకు ఇది గొప్ప గుర్తింపని పేర్కొన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం క్యాడెట్‌ను అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కళాశాల ఎన్‌సీసీ కేర్‌టేకర్ ఆఫీసర్ వై. యశస్విని, సూపరింటెండెంట్ వీరయ్య నాయక్, బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొని సాయి తేజును అభినందించారు.

# పదేళ్ల సీఎంగా ఉన్న వ్యక్తి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదు

**ప్రజాప్రతినిధులపై అవమానకర వ్యాఖ్యలు తగవు**

**వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య**

**హనుమకొండ / జై భీమ్ న్యూస్ :**



తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపై వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రంగా స్పందించారు. తెలంగాణ కాంగ్రెస్ ఎంపీలను “వెధవలు” అంటూ వ్యాఖ్యానించడం సరైన పద్ధతి కాదని ఎంపీ పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికైన ప్రజాప్రతినిధులపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని స్పష్టం చేశారు.ఎతెలంగాణ విభజన అంశంపై తేజస్వి సూర్య చేసిన వ్యాఖ్యలను తాను పార్లమెంట్‌లోనే ఖండించినట్లు ఎంపీ డాక్టర్ కడియం కావ్య గుర్తుచేశారు. ఒక తెలంగాణ ఎంపీగా, తెలంగాణ ఆడబిడ్డగా అవి అనుచిత వ్యాఖ్యలని నిలదీశానని తెలిపారు. అలాగే పార్లమెంట్ నుంచి ఆ వ్యాఖ్యలను తొలగించాలని కూడా డిమాండ్ చేసినట్లు చెప్పారు. ఈ అంశంపై కాంగ్రెస్ ఎంపీలు ముక్తకంఠంతో ఖండించడంతో పాటు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా క్షమాపణలు చెప్పిన విషయాన్ని ఎంపీ ప్రస్తావించారు. ఈ పరిణామాలన్నీ మాజీ సీఎం కేసీఆర్ దృష్టికి చేరలేదని, లేదా ఆయన పూర్తిస్థాయి సమాచారం తెలుసుకోలేదని భావిస్తున్నట్లు పేర్కొన్నారు. నిజానిజాలు తెలుసుకుని మాట్లాడితే బాగుంటుందని ఒరగలిపి డాక్టర్ కడియం కావ్య కేసీఆర్‌కు సూచించారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని అవమానించే వ్యాఖ్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని హెచ్చరించారు. పదేళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేసిన నాయకుడు ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని అభిప్రాయపడ్డారు. తెలంగాణ అభివృద్ధికి సంబంధించి నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఉంటే మాజీ సీఎం కేసీఆర్ ఇవ్వాలని కోరుతూ, ప్రజా సమస్యలపై చర్చలు జరపడం ద్వారా రాష్ట్రానికి మేలు చేకూరుతుందని కడియం కావ్య పేర్కొన్నారు.

జై భీమ్ తెలుగు దినపత్రిక
POWER OF PEOPLE
Jai Bheem

# ఈ చిన్న చిన్న అలవాట్లతో పిల్లల జ్ఞాపకశక్తి పెరుగుతుంది..!



పిల్లలు చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవాలంటే సరైన అభ్యాస పద్ధతులు అనుసరించాలి. జ్ఞాపకశక్తిని పెంచే కొన్ని ముఖ్యమైన వ్యూహాలు ఉన్నాయి. వీటిని పాటించడం వల్ల చదువు మరింత ప్రభావవంతంగా మారుతుంది. చురుకైన అభ్యాసం, విజువల్ లెర్నింగ్, మైండ్ మ్యాప్స్, ఫ్లాష్‌కార్డ్స్ వంటివి పిల్లల మెదడు పనితీరును మెరుగుపరిచి ఎక్కువ కాలం గుర్తుంచుకునేలా చేస్తాయి. పిల్లలు చదివిన విషయాలను సులభంగా గుర్తుంచుకోవాలంటే సరైన అభ్యాస పద్ధతులు అవసరం. కొన్ని సాధారణ అలవాట్లు మెదడు పనితీరును మెరుగుపరచి, జ్ఞాపకశక్తిని పెంచుతాయి. సమర్థవంతమైన అభ్యాసం కోసం జ్ఞాపకశక్తిని మెరుగుపర్చే వ్యూహాలను అనుసరించడం చాలా అవసరం. చురుకైన అభ్యాసం, విజువలైజేషన్, చిన్న గుర్తింపు పదాలు వంటివి చదివిన విషయాలను మెదడులో నిలుపుకోవడానికి సహాయపడతాయి. ఈ పద్ధతులు చదువును మరింత సమర్థవంతంగా, ఆనందదాయకంగా మార్చేస్తాయి. నిత్యం ఒక నిర్దిష్ట సమయాన్ని చదువుకు కేటాయించడం వల్ల పిల్లలు క్రమశిక్షణతో చదువుకునే అలవాటు పెంచుకుంటారు. ఇది విషయాలను సులభంగా గుర్తుంచుకోవడానికి సహాయపడుతుంది. క్రమం తప్పకుండా చదివితే మేమరీ పవర్ మెరుగుపడుతుంది. క్లిష్టమైన విషయాలను చిన్న పదాలతో, ప్రాసలతో లేదా గుర్తించదగిన విధంగా రూపొందించుకోవడం వల్ల పిల్లలు సులభంగా అర్థం చేసుకోవచ్చు. మానసిక ఉపాయాలు, గుర్తింపు పదాలు విద్యార్థులకు చదివిన విషయాలను మరింత సులభంగా గుర్తుంచుకునేలా చేస్తాయి. చర్చలు, బోధన, ఆచరణాత్మక పద్ధతులు పిల్లల చదువును మరింత ప్రభావవంతంగా మారుస్తాయి. చురుకైన అభ్యాసం ద్వారా పిల్లలు ఎక్కువ కాలం విషయాలను గుర్తుంచుకోవచ్చు. ఇతరులకు నేర్చుకున్న విషయాలను బోధించడం మరింత మేలు చేస్తుంది. ఒకేసారి ఎక్కువ విషయాలను చదవడం కన్నా, చిన్న చిన్న ముక్కలుగా విభజించి చదివితే మెదడు వాటిని సులభంగా గుర్తుంచుకోగలదు. దీనిని చంకింగ్ అనే వ్యూహంగా పిలుస్తారు. ఇది ఎక్కువ సమాచారం మెదడులో నిల్వ ఉండేలా చేస్తుంది. ఫ్లాష్‌కార్డ్స్ ద్వారా ముఖ్యమైన విషయాలను పిల్లలు సులభంగా గుర్తుంచుకోవచ్చు. ముఖ్యమైన సమాచారాన్ని చిన్న కార్డులపై రాసి తరచూ పునర్వ్యమర్శ చేయడం జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తుంది. పిల్లలు విజువల్‌గా ఆలోచించేలా ప్రోత్సహించాలి. మైండ్ మ్యాప్స్, చిత్రాలు, గమనికలు వంటివి ఉపయోగించడం వల్ల జ్ఞాపకశక్తి పెరుగుతుంది. చదివిన విషయాలను ఒక కథలా మానసికంగా ఊహించుకోవడం అవగాహన పెంచుతుంది. తరచూ పునర్వ్యమర్శ చేయడం ద్వారా పిల్లలు నేర్చుకున్న విషయాలను ఎక్కువ కాలం గుర్తుంచుకోవచ్చు. స్పేస్డ్ రిపిటిషన్ అనే పద్ధతి ద్వారా చదివిన అంశాలను సమయానుసారం మళ్లీ మళ్లీ పునర్వ్యమర్శ చేయాలి. నిద్ర, సరైన ఆహారం, వ్యాయామం మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఆరోగ్యంగా ఉండే పిల్లలు ఎక్కువ ఏకాగ్రతతో చదవగలుగుతారు. మంచి జీవనశైలి మెదడు చురుకుగా ఉండేలా చేస్తుంది. ఈ అలవాట్లు పిల్లలకు చదువుపై ఆసక్తి పెంచడంతో పాటు జ్ఞాపకశక్తిని మెరుగుపరుస్తాయి. సరైన పద్ధతులను పాటిస్తే పిల్లలు మరింత ప్రభావవంతంగా అభ్యసించగలరు.

# కంది పప్పు అసలైనదేనా?

చాలా మంది ఇష్టంగా తినే వంటకాల్లో పప్పుచారు, సాంబారు ముఖ్యమైనవి. ఇవి లేకుండా ఏ ఇంట్లోనూ భోజనం పూర్తి కాదు. అందువల్ల, చాలా మంది వంటలు తయారు చేయడానికి కంది పప్పును ఉపయోగిస్తుంటారు. ఇందులో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. దక్షిణ భారతదేశంలో వంటకాలకు ఎక్కువగా ఉపయోగించే పదార్థాల్లో కందిపప్పు ఒకటి. దీనితో తయారు చేసిన రసం, సాంబారు లేకుండా ఏ ఇంట్లోనూ భోజనం పూర్తి కాదు. అందువల్ల, చాలా మంది వంటలు తయారు చేయడానికి కంది పప్పును ఉపయోగిస్తుంటారు. ఇందులో ప్రోటీన్, ఫైబర్ పుష్కలంగా ఉండటం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. అయితే ఇటీవల కాలంలో కొంతమంది వ్యాపారులు అధిక లాభాలకు అలవాటుపడి రసాయనిక రంగు వేసిన కల్తీ పప్పును అమ్ముతున్నారు. ఈ రంగు పప్పుధాన్యాలను తినడం వల్ల అనేక ఆరోగ్య దుష్ప్రభావాలు ఉంటాయి. అందువల్ల పప్పు కొనడానికి ముందు దాని స్వచ్ఛతను తనిఖీ చేయడం చాలా ముఖ్యం. నకిలీ పప్పును గుర్తించడానికి ఇక్కడ చిట్కాలు ఉన్నాయి. సహజ కంది పప్పు పరిమాణంలో చిన్నగా, లేత పసుపు రంగులో ఉంటుంది. హైబ్రిడ్ కాయధాన్యాలు తక్కువ పోషక విలువలను కలిగి ఉంటాయి. పరిమాణంలో పెద్దవిగా ఉంటాయి. మార్కెట్లో కంది పప్పు కొనే ముందు చేయవలసిన పని వాటిని మీ చేతిలో వేసి రుద్దడం. ఇలా రుద్దినప్పుడు పప్పు గోధుమ రంగులోకి మారితే అది కల్తీ అని అర్థం. రంగు మారకపోతే అది స్వచ్ఛమైనదని ఖచ్చితంగా చెప్పవచ్చు. కంది పప్పు నిజమైనదో కాదో తెలుసుకోవడానికి మరో టెస్ట్ కూడా చేయవచ్చు. గోరువెచ్చని నీటిలో ఐదు నిమిషాల పాటు కాసింత కంది పప్పు నానబెట్టాలి. నీరు పసుపు రంగులోకి మారితే, ఈ పప్పు కల్తీ అని అర్థం చేసుకోవాలి. పప్పు స్వచ్ఛతను పరీక్షించడానికి హైడ్రోక్లోరిక్ ఆమ్లాన్ని కూడా ఉపయోగించవచ్చు. ఒక టేబుల్ స్పూన్ కంది పప్పుని నీటిలో కలపాలి. దానికి రెండు చుక్కల హైడ్రోక్లోరిక్ ఆమ్లం కలపాలి. ఈ సమయంలో పప్పు వేరే రంగులోకి మారితే అది కల్తీ అని అర్థం. నకిలీ పప్పు కూడా చౌక ధరకు లభిస్తుంది. అందువల్ల శుభ్రమైన, మధ్యస్థ పరిమాణంలో ఉన్న పప్పు ధాన్యాలను మాత్రమే ఎంచుకోవాలి. తక్కువ ధరకు అమ్ముతుంటే, దాని నాణ్యత బాగాలేదని అర్థం చేసుకుని.. దానిని కొనుగోలు చేయకుండా జాగ్రత్త తీసుకోవాలి.




# మోడీ ప్రభుత్వ వైఫల్యంతో దేశంలో పెట్రోల్, డీజిల్ కొరత

**హైదరాబాద్ / జై భీమ్ న్యూస్ :**

దేశ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా నిలిచే ఇంధన రంగం ప్రస్తుతం అనిశ్చితి మేఘాల్లో చిక్కుకుంది. పెట్రోల్, డీజిల్ సరఫరాపై దేశవ్యాప్తంగా ఆందోళనలు వ్యక్తమవుతున్న వేళ, కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు, అనుసరిస్తున్న విధానాలు తీవ్ర విమర్శలకు గురవుతున్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో ముడి చమురు ధరలు మారుతున్నప్పటికీ, దేశీయంగా ఇంధన ధరలను సమర్థవంతంగా నియంత్రించడంలో కేంద్రం విఫలమైందనే అభిప్రాయం బలపడుతోంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పెట్రోల్, డీజిల్‌పై కేంద్ర ఎక్సైజ్ సుంకాలను భారీగా పెంచింది. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన సమయంలో కూడా ఆ లాభాలను ప్రజలకు అందించకుండా, పన్నుల రూపంలో కేంద్ర ఖజానాను నింపుకోవడమే ప్రధాన లక్ష్యంగా పెట్టుకుందనే విమర్శలు వచ్చాయి. ఫలితంగా సామాన్య ప్రజలు, రైతులు, రవాణా రంగం తీవ్రంగా నష్టపోయాయి.

**వ్యూహాత్మక నిల్వలపై నిర్లక్ష్యం**

దేశానికి అవసరమైన వ్యూహాత్మక చమురు నిల్వలను పెంచడంలో కేంద్రం నిర్లక్ష్యంగా వ్యవహరించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. అంతర్జాతీయ ఉద్రిక్తతలు, సరఫరా అంతరాయాలు తలెత్తిన ప్రతిసారీ దేశీయ మార్కెట్లో కొరత భయాలు నెలకొంటున్నాయి. ముందస్తు ప్రణాళిక, సమర్థవంతమైన నిర్వహణ లోపించడం వల్ల పరిస్థితి మరింత క్లిష్టమవుతోంది. ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ రంగ చమురు సంస్థలు ఆర్థిక ఒత్తిడిని ఎదుర్కొంటున్నాయి. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా ధరలు నిర్ణయించుకునే స్వేచ్ఛ లేకపోవడం, రాజకీయ ప్రయోజనాల కోసం ధరలను కట్టడి చేయడం వల్ల ఆయా సంస్థల ఆర్థిక స్థితి దెబ్బతింటోంది. దీని ప్రభావం సరఫరా వ్యవస్థపై పడే ప్రమాదం ఉందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. రైతులకు, రవాణా రంగానికి తీవ్ర దెబ్బ డీజిల్ ధరల పెరుగుదల, సరఫరా అంతరాయాలు వ్యవసాయ రంగంపై ప్రత్యక్ష ప్రభావం చూపుతున్నాయి. ట్రాక్టర్లు, పంప్‌సెట్లు, రవాణా వాహనాల నిర్వహణ ఖర్చులు పెరగడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సరుకు రవాణా వ్యయం పెరగడంతో దాని భారం చివరికి వినియోగదారులపై పడుతోంది. కొన్ని ప్రాంతాల్లో ఇంధన సరఫరాపై ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. సామాజిక మాధ్యమాల్లో వస్తున్న వార్తలు ప్రజల్లో భయాందోళనలను పెంచుతున్నాయి. ఇలాంటి సమయంలో కేంద్ర ప్రభుత్వం స్పష్టమైన హామీ ఇవ్వడంలో, పరిస్థితిని సమర్థవంతంగా వివరించడంలో విఫలమైందనే విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రజల అవసరాలను ముందుగా గుర్తించి, ముందస్తు చర్యలు తీసుకోవడం ఏ ప్రభుత్వానికైనా ప్రాథమిక బాధ్యత. కానీ ఇంధన రంగంలో మోడీ ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యం, నిర్ణయాల ఆలస్యం ప్రజల్లో అసంతృప్తిని పెంచుతోంది. దేశాన్ని ఆర్థికంగా బలపరుస్తామని చెప్పిన ప్రభుత్వం, ఇంధన భద్రతను సైతం సమర్థంగా నిర్వహించలేకపోవడం ఆందోళనకరం. పెట్రోల్, డీజిల్ కేవలం ఇంధనాలు మాత్రమే కావు అవి దేశ ఆర్థిక వ్యవస్థను నడిపించే ప్రధాన శక్తి. ఇలాంటి కీలక రంగంలో కేంద్ర ప్రభుత్వం వైఫల్యం ప్రదర్శిస్తే, దాని ప్రభావం ప్రతి కుటుంబంపై, ప్రతి రంగంపై పడుతుంది. రాజకీయ ప్రచారాల కంటే ప్రజల సమస్యల పరిష్కారంపైనే దృష్టి సారించాల్సిన సమయం ఆసన్నమైంది. ఇంధన భద్రతపై కేంద్రం వెంటనే సమగ్ర కార్యాచరణ చేపట్టాలని దేశ ప్రజలు కోరుతున్నారు.




# నిప్పులు" చెరుగుతున్న" నిఘా విభాగం





**అక్రమార్కుల ఆగడాలను అట్టే పసిగట్టేస్తున్నారు**
**భూకబ్జాదారులకు వణుకు పుట్టిస్తున్నారు.**
**జఠిలమైన సమస్యల పట్ల అద్భుతమైన విచారణ చేస్తున్నారు.**
**సీపి సన్ ప్రీత్ సింగ్ పరిపాలనలో మరింత బలపడిన నిఘా విభాగం**
**తప్పులకు పాల్పడుతున్న అధికారులపై తక్షణ చర్యలకు నివేదికలు ఇస్తున్నారు.**
**నిఘా విభాగంలో ఏసిపి జితేందర్ రెడ్డి అరుదైన అధికారి.**
**స్టేషన్ల వారీగా కేసుల పురోగతిని క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు.**
**సెంట్రల్ జోన్ (సీఐ) ఇంచార్జ్,ఎస్బి అడ్మిన్ ఆఫీసర్ పరిజ్ఞానాలకు కొదవలేదు.**

**వరంగల్ పోలీస్ శాఖ జై భీమ్ న్యూస్:-**

ప్రతి సమస్యపై లోతైన విచారణ చేపట్టడంలో వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని నిఘా విభాగానికి ప్రత్యేకమైన గుర్తింపు దక్కుతుంది.ప్రజల మన్ననలను పొందుకోవడం కోసం కాకుండా వృత్తి ధర్మాన్ని నిజాయితీగా నిర్వర్తించడంలో ఎలాంటి కల్మషం లేకుండా శాఖ పరమైన విధుల్లో జఠిలమైన సమస్యల పట్ల శాశ్వతమైన పరిష్కారాలను చూపిస్తూ తప్పులకు పాల్పడుతున్న అధికారులను తక్షణపాటుగా సస్పెండ్ చేయించే విధంగా నివేదికల సిద్ధపరుస్తుండడమే కాకుండా దీర్ఘకాలిక సమస్యల పట్ల ప్రత్యేక దృష్టి సారిస్తుండడం నిఘావిభాగంలోని ప్రత్యేక విధులుగా చెప్పుకోవాల్సి ఉంటుంది.ప్రతిరోజు స్టేషన్ల వారీగా సిద్ధపాటు చేయబడుతున్న డిఎస్ఆర్ రిపోర్ట్ లోని వినతి పత్రాలను పరిశీలిస్తూ వాటిలోని లొసుగులను గమనిస్తూ ఉన్నత స్థాయి టెలీ కాన్ఫరెన్స్ లలో ప్రజలకు న్యాయం జరిగే విధంగా తగు జాగ్రత్తలతో కూడిన విలువైన సమాచారాలను సేకరిస్తూ సీపీ సన్ ప్రీత్ సింగ్ కు తెలియజేయడం పట్ల ఎంతో విజ్ఞతను చూపిస్తున్నారని తెలుస్తోంది.పోలీస్ కమిషనరేట్ పరిధిలో భూకబ్జాలపై ఉక్కు పాదం మోపుతున్న నిఘా విభాగం భూకబ్జాదారుల భరతం పట్టడం కోసం ఎప్పటికప్పుడు పోలీస్ స్టేషన్లను అయత్త పరుస్తూ భూకబ్జాల నియంత్రణకు తీవ్రమైన కృషి చేస్తుంది.ప్రస్తుత సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ వరంగల్ పోలీస్ కమిషనర్ గా బాధ్యతలు చేపట్టిన తర్వాత నిఘా విభాగంలోని పలు విధివిధానాలపై ప్రత్యేక దృష్టి పెట్టి మరింత బలపరచాలని అందులో భాగంగానే స్టేషన్ల వారీగా అధికారులపై వస్తున్న వినతి పత్రాలపై విచారణ చేపడుతూ సరైన పందాలో నివేదికలను సిద్ధపరిచి ఉన్నతాధికారులకు సమర్పిస్తున్నారు.సిపి సన్ ప్రీత్ సింగ్ ఐపీఎస్ అత్యంత క్లిష్టమైన కేసులలో కేవలం నిఘా విభాగం సమర్పించే విచారణ నివేదికల మీద మాత్రమే పూర్తిగా కమి కమిషనరేట్ లోని ప్రజలు బలంగా విశ్వసిస్తున్నారు.రాష్ట్రమంతా మతకల్లోలాలతో భూకబ్జాలతో రెచ్చిపోతుండగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మాత్రం మిగతా జిల్లాలతో పోల్చి చూసుకుంటే కాస్తంత తక్కువగా కనిపిస్తుంది.చిట్ ఫండ్స్ కంపెనీలు కస్టమర్లను విపరీతమైన వేధింపులకు గురిచేస్తుండగా పోలీస్ నిఘా విభాగం చొరవతో కస్టమర్లకు కావాల్సినంత మేలు జరుగుతుందని అన్ని పోలీస్ స్టేషన్లో చిట్ఫండ్ కంపెనీల యజమానులపై కేసులు కట్టబడి జైలు జీవితాలను అనుభవించేలా చేయడంలో క్రియాశీలక పాత్ర పోషించింది నిఘా విభాగమేనని చెప్పుకోవాలి.స్టేషన్ల వారీగా చాలా సందర్భాల్లో బాధితులకు న్యాయం జరగటం లేదని తెలుస్తున్న ప్రతి సందర్భంలో బాధితులు న్యాయం కోరుతూ నేరుగా సిపీని కలుస్తున్న సందర్భంలో అలాంటి కేసులపై సీపి ప్రత్యేక చొరవతో రహస్యమైన పద్ధతిలో నిఘా విభాగం అధికారులచే విచారణ చేపట్టించి సరియైన నివేదికలు తెప్పించుకొని బాధితులకు న్యాయం చేస్తుండడమే కాకుండా కేసుల విచారణలో అలసత్వము, నిరసత్వము, తప్పుడులకు పాల్పడిన అధికారులపై నేరుగా సస్పెండ్ లాంటి చర్యలు చేపట్టడం పూర్తిగా సాంకేతికమైన పరిజ్ఞానంతో కూడుకున్న విచారణ నివేదికలు సిద్ధపాటు చేయడం వల్ల మాత్రమే ఇలాంటి కఠినమైన చర్యలు తీసుకోవడానికి సులభతరం అవుతుందని దానివల్ల పోలీస్ విభాగంపై ప్రజలకు పూర్తిస్థాయిలో నమ్మకం కల్పించడం ప్రజల్లో విశ్వాసాన్ని బలపరచడం కోసం చేస్తున్న ప్రయత్నంలో భాగమని చెప్పుకోవాల్సి ఉంది. అలాంటి సందర్భంలోనే ఇలాంటి క్లిష్టమైన కేసుల విచారణను గంటల తరబడి కూర్చుండి క్షేత్రస్థాయి సమాచారాన్ని సేకరిస్తూ నిజాయితీతో కూడిన నివేదికలను పారదర్శకంగా సిద్ధపరుస్తూ పోలీస్ ఉన్నతాధికారులకు వెన్నుముకగా నిలవడంలో ఎలాంటి క్రియాశీలక పాత్ర పోషిస్తుందో ఇలాంటి క్లిష్టమైన కేసుల విచారణలను గమనిస్తున్నప్పుడు ప్రజలకు గర్వంతో కూడిన స్పష్టత ఏర్పడుతుంది.వరంగల్ కమిషనరేట్ పరిధిలోని ప్రజలకు పోలీస్ నిఘా విభాగ కార్యాలయం రక్షణ కవచముల నిలుస్తున్నదన్నది వాస్తవం.

# హైదరాబాద్ లోని పలు పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు

**తెలంగాణలో పెరుగుతున్న ఇంధన కొరత సమస్య**
**ప్రస్తుతం పెట్రోల్ కన్నా ఎక్కువగా ఉన్న డీజిల్ కొరత**
**ఇంధన కొరత వార్తలను నమ్మొద్దన్న పౌరసరఫరాల శాఖ కమిషనర్**

**హైదరాబాద్, జై భీమ్ న్యూస్**

ఇంధన కొరత సమస్య ఇప్పుడు తెలంగాణ వినియోగదారులను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఈ సంక్షోభం, తాజాగా హైదరాబాద్ సహా తెలంగాణలోని పలు జిల్లాలకు పాకింది. నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని పౌరసరఫరాల శాఖ భరోసా ఇస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో పెట్రోల్ బంకుల వద్ద 'నో స్టాక్' బోర్డులు దర్శనమిస్తుండటంతో వాహనదారులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం పెట్రోల్ కంటే డీజిల్ కొరత తీవ్రంగా కనిపిస్తోంది. వ్యవసాయ పనులకు, భారీ వాహనాలకు డీజిల్ అత్యవసరమైన తరుణంలో స్టాక్ లేదని నిర్వాహకులు చేతులెత్తేస్తున్నారు. దీంతో రాబోయే రోజుల్లో ఇంధనం దొరకదనే వదంతులు సోషల్ మీడియాలో షికారు చేయడంతో, ప్రజలు డబ్బాలు, డ్రమ్ములతో బంకుల వద్దకు క్యూ కడుతున్నారు. పెట్రోలియం డీలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు అమరేందర్ రెడ్డి ఈ సమస్య వెనుక ఉన్న ఆసక్తికర విషయాలను వెల్లడించారు. అంతర్జాతీయంగా ముడి చమురు ధరలు పెరుగుతున్నా, దేశీయంగా ధరలు పెరగకపోవడంతో ఆయిల్ కంపెనీలు భారీగా నష్టపోతున్నాయి. ఈ నష్టాలను తగ్గించుకునే క్రమంలో కంపెనీలు తమ రిటైల్ అవుట్‌లెట్లకు చేసే సరఫరాలో భారీగా కోత విధించాయి. అడ్వాన్స్ పేమెంట్ చేసినా ట్యాంకర్లు రావడం లేదని, క్రెడిట్ ఫెసిలిటీని కూడా కంపెనీలు రద్దు చేశాయని ఆయన పేర్కొన్నారు. మరోవైపు, రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు పుష్కలంగా ఉన్నాయని పౌరసరఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర స్పష్టం చేశారు. వినియోగదారులు వదంతులు నమ్మి ఆందోళన చెందవద్దని, ఇంధనాన్ని నిల్వ చేసే ప్రయత్నం చేయవద్దని ఆయన కోరారు.



# ఐపీఎల్ 2026: ఢిల్లీ క్యాపిటల్స్ పై టాస్ గెలిచిన ఆర్సీబీ

**ఐపీఎల్ 2026లో ఢిల్లీ, బెంగళూరు మధ్య కీలక మ్యాచ్**

**టాస్ గెలిచి ఫీల్డింగ్ ఎంచుకున్న ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్**

**తాము కూడా ఫీల్డింగే తీసుకోవాలనుకున్నామని చెప్పిన ఢిల్లీ కెప్టెన్ అక్షర్ పటేల్**

**ఢిల్లీ జట్టులోకి చమీర, జేమీసన్‌లను తీసుకున్నామని అక్షర్ వెల్లడి**

**విజయపరంపరను కొనసాగించాలని చూస్తున్న బెంగళూరు**

ఢిల్లీలోని అరుణ్ జైట్లీ స్టేడియంలో ఢిల్లీ క్యాపిటల్స్ (డీసీ), రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్సీబీ) మధ్య కీలక పోరుకు రంగం సిద్ధమైంది. ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచిన ఆర్సీబీ కెప్టెన్ రజత్ పటీదార్ ఫీల్డింగ్ ఎంచుకున్నాడు.టాస్ గెలిచిన అనంతరం రజత్ పటీదార్ మాట్లాడుతూ.. "మేం ముందుగా బౌలింగ్ చేస్తాం. ఇది అధిక స్కోర్లు నమోదయ్యే మైదానం. ఛేజింగ్‌లో ప్రత్యర్థిపై ఒత్తిడి పెంచాలని భావిస్తున్నాం. మా జట్టులో వేర్వేరు మ్యాచ్‌లలో వేర్వేరు ఆటగాళ్లు రాణించడం సానుకూలాంశం. మంచి క్రికెట్ ఆడుతూ మా విజయాల జోరును కొనసాగించాలనుకుంటున్నాం" అని తెలిపారు.ఢిల్లీ క్యాపిటల్స్ కెప్టెన్ అక్షర్ పటేల్ మాట్లాడుతూ.. "టాస్ గెలిస్తే మేం కూడా ఫీల్డింగే ఎంచుకునేవాళ్లం. ఇక్కడి పిచ్ ఛేజింగ్‌కు అనుకూలంగా మారుతుంది. గత మ్యాచ్‌లో 264 పరుగులు చేసినా ఓడిపోయాం. మా అత్యుత్తమ ఫీల్డర్లు కూడా క్యాచ్‌లు వదిలేశారు. అదృష్టం కలిసిరానప్పుడు దాని గురించి ఎక్కువగా ఆలోచించకూడదు. ఈ మ్యాచ్‌లో రెండు మార్పులు చేశాం. ముఖేశ్ కుమార్‌కు విశ్రాంతినిచ్చి, పవర్‌ప్లేలో వికెట్లు తీయడం కోసం విదేశీ బౌలర్లు దుష్మంత చమీర, కైల్ జేమీసన్‌లను జట్టులోకి తీసుకున్నాం" అని వివరించారు.

**జట్ల వివరాలు:**

ఢిల్లీ క్యాపిటల్స్ సాహిల్ పరాఖ్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీశ్ రాణా, సమీర్ రిజ్వీ, ట్రిస్టన్ స్టబ్స్, డేవిడ్ మిల్లర్, అక్షర్ పటేల్ (కెప్టెన్), దుష్మంత చమీర, కైల్ జేమీసన్, కుల్దీప్ యాదవ్, టి. నటరాజన్. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.విరాట్ కోహ్లీ, దేవదత్ పడిక్కల్, రజత్ పటీదార్ (కెప్టెన్), జితేశ్ శర్మ (వికెట్ కీపర్), టిమ్ డేవిడ్, రొమారియో షెపర్డ్, కృనాల్ పాండ్యా, భువనేశ్వర్ కుమార్, జోష్ హేజిల్‌వుడ్, సుయాశ్ శర్మ, రసిఖ్ సలామ్ దార్.



# చిన్నస్వామి స్టేడియంలో విధ్వంసం.. 240 సీసీ కెమెరాల ధ్వంసం.. ఇద్దరు నిందితుల అరెస్ట్

**ఆర్‌సీబీ-జీటీ మ్యాచ్ సందర్భంగా చిన్నస్వామి స్టేడియంలో భారీ భద్రతా లోపం**

**240కి పైగా సీసీ కెమెరాలను ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**సబ్ కాంట్రాక్ట్ సంస్థకు చెందిన ఇద్దరు ఉద్యోగుల పనేనని నిర్ధారణ**

**రూ.10 లక్షల బకాయిలు చెల్లించలేదనే ఆగ్రహంతో ఈ చర్య**

**క్యూబన్ పార్క్ పీఎస్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు**

ఐపీఎల్ 2026 మ్యాచ్ సందర్భంగా బెంగళూరులోని ఎం. చిన్నస్వామి స్టేడియంలో భారీ భద్రతా వైఫల్యం వెలుగుచూసింది. ఈ నెల 24న రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ), గుజరాత్ టైటాన్స్ (జీటీ) మధ్య జరిగిన మ్యాచ్‌కు ముందు స్టేడియంలోని నిఘా వ్యవస్థను ఉద్దేశపూర్వకంగా ధ్వంసం చేసిన ఇద్దరు వ్యక్తులను బెంగళూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ ఘటనలో దాదాపు 240 సీసీ కెమెరాలు పనిచేయకుండా పోయాయి. పోలీసుల ఎఫ్ఐఆర్ ప్రకారం చిత్రదుర్గ జిల్లా హిరియూర్‌కు చెందిన మంజునాథ్ (37), ఉత్తరప్రదేశ్‌కు చెందిన అబ్దుల్ కలాం (19) ఈ విధ్వంసానికి పాల్పడినట్లు గుర్తించారు. వీరు స్టేడియం డిజిటల్ సర్వైలెన్స్ బాధ్యతలు చూస్తున్న ఐవీఎస్ డిజిటల్ సొల్యూషన్స్ అనే సంస్థ కింద సబ్ కాంట్రాక్టు పద్ధతిలో పనిచేస్తున్నారు. డీయాక్టివేట్ చేసిన యాక్సెస్ కార్డును ఉపయోగించి, నిందితులు ఉదయం 11:30 గంటలకు స్టేడియంలోని సీసీటీవీ కంట్రోల్ రూమ్, సర్వర్ రూమ్ వంటి నిషేధిత ప్రాంతాల్లోకి ప్రవేశించారు. అక్కడ నెట్‌వర్క్ వీడియో రికార్డర్లు (NVRs), ఫైబర్ ఆప్టిక్ కనెక్షన్లను ధ్వంసం చేశారు. దీంతో ఎంట్రీ గేట్లు, కాన్కోర్సులు, డీ కార్పొరేట్ స్టాండ్ వంటి కీలక ప్రాంతాల్లోని కెమెరాలు పనిచేయడం మానేశాయి. సుమారు రూ.10 లక్షల బకాయిలు చెల్లించకపోవడంతోనే ఆగ్రహంతో ఈ విధ్వంసానికి పాల్పడినట్లు నిందితులు విచారణలో అంగీకరించినట్లు సమాచారం. అయితే, ఈ వాదనపై పోలీసులు పూర్తిస్థాయిలో దర్యాప్తు చేస్తున్నారు. కాంట్రాక్టర్ల పర్యవేక్షణ, యాక్సెస్ కంట్రోల్ విధానాల్లోని లోపాలను కూడా పరిశీలిస్తున్నారు.స్టేడియం నిఘా వ్యవస్థలతో సంబంధమున్న స్టాక్ టెక్నాలజీస్ ప్రైవేట్ లిమిటెడ్ ఉద్యోగి ఆదిత్య భట్ ఫిర్యాదు మేరకు క్యూబన్ పార్క్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. నిందితులు సున్నితమైన ప్రాంతాల్లో తిరుగుతున్నట్లు సీసీ ఫుటేజీలో రికార్డయినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటన జరిగిన వెంటనే అధికారులు అప్రమత్తమై, ప్రత్యామ్నాయ భద్రతా ఏర్పాట్లు చేయడంతో మ్యాచ్‌కు ఎలాంటి ఆటంకం కలగకుండా ముగిసింది. ఇదిలా ఉంటే.. ఐపీఎల్ 2026 షెడ్యూల్ ప్రకారం ఆర్‌సీబీ ఇప్పటికే బెంగళూరులో తన హోం మ్యాచ్‌లను పూర్తి చేసుకుంది. మిగిలిన మ్యాచ్‌లను రాయ్‌పూర్‌లో ఆడనుంది.



## గర్భిణులు కాఫీ తాగొచ్చా?




గర్భధారణ సమయంలో జీవనశైలి, ఆహారపు అలవాట్లపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి. కాబోయే తల్లులలో తరచుగా తలెత్తే ప్రశ్న ఏమిటంటే కాఫీ తాగడం మంచిదేనా అని. ముఖ్యంగా కెఫీన్ కంటెంట్ కారణంగా వారి శిశువు మెదడు అభివృద్ధికి సురక్షితమేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతుంటాయి. కెఫీన్ ఎక్కువగా తీసుకోవడం వల్ల పిండంపై ఎలాంటి ప్రభావం ఉంటుంది? కాఫీ అనేది కెఫిన్ ప్రసిద్ధ మూలం. ఇది కేంద్ర నాడీ వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. మితమైన మొత్తంలో కెఫిన్ చాలా మందికి సురక్షితంగా పరిగణిస్తుంటారు. గర్భధారణ సమయంలో తల్లి ఏది తిన్నా అది కడుపులో పెరుగుతున్న బిడ్డపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుందని చెబుతున్నారు వైద్యులు. గర్భిణీ స్త్రీలు కెఫిన్ చాలా నెమ్మదిగా జీర్ణం కావడమే దీనికి కారణం. రక్తప్రవాహంలో ఎక్కువసేపు ఉంటుంది. కెఫీన్‌ను సమర్థవంతంగా విచ్ఛిన్నం చేయడానికి అవసరమైన ఎంజైమ్‌లు పిండంలో లేనందున బిడ్డపై ప్రభావం చూపుతుందంటున్నారు. కెఫీన్ వినియోగం పిండం మెదడు అభివృద్ధిని ఎలా ప్రభావితం చేస్తుంది? గర్భధారణ సమయంలో అధిక కెఫిన్ శిశువు మెదడు అభివృద్ధికి ఆటంకం కలిగిస్తుంది. ఇది భవిష్యత్ పలు సమస్యలకు దారి తీసేలా ఉంటుంది. న్యూరోఫార్మకాలజీలో ప్రచురించిన పరిశోధన ప్రకారం.. చాలా కెఫిన్ మెదడు సర్క్యూట్లకు అంతరాయం కలిగిస్తుందని సూచిస్తుంది. కొన్ని అధ్యయనాలు గర్భంలో అధిక స్థాయిలో కెఫిన్‌కు గురయ్యే శిశువులకు అటెన్షన్ డిజార్డర్స్, హైపర్యాక్టివిటీ వంటి సమస్యలు వచ్చే ప్రమాదం ఎక్కువగా ఉంటుందని సూచిస్తున్నాయి. అయినప్పటికీ, ఈ ప్రమాదాలు ప్రధానంగా అధిక కెఫిన్ వినియోగంతో ముడిపడి ఉన్నాయని డాక్టర్ విష్ణోయ్ చెబుతున్నారు.

## ఉప్పు తినడం పూర్తిగా మానేశారా?



ఒక హెల్తీ అడల్ట్ రోజుకు 4 గ్రాముల కంటే ఎక్కువ ఉప్పు తినకూడదని ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక తెలిపింది. అలాగని ఉప్పు పూర్తిగా మానేయకూడదు అంటున్నారు నిపుణులు. అయితే 30 రోజులు సాల్ట్ తినడం మానేస్తే ఏమవుతుందో ఇప్పుడు మనం తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. బరువు తగ్గుతారు : ఉప్పు తినడం ఆపేస్తే బరువు తగ్గుతారు అంటున్నారు నిపుణులు. ఒక నెల పాటు సాల్ట్ తినకపోతే శరీరం తక్కువ సోడియంకు అడ్జస్ట్ అవడం మొదలు అవుతుంది దీంతో సోడియం లెవెల్స్ డ్రాప్ అవుతాయి. ఆ పరిస్థితులకు శరీరం సర్దుకుంటుంది కూడా. సాధారణంగా సోడియం నీటి శాతాన్ని హోల్డ్ చేయడానికి సహాయపడుతుంది. శరీరంలో అది ఎక్కువ లేకపోతే నీటి శాతం తగ్గుతుంది కాబట్టి వెయిట్ లాస్ అవుతారు. సాల్టీ ఫుడ్స్‌లో చాలా కేలరీలు ఉంటాయి. వీటికి దూరంగా ఉంటే కేలరీల ఇన్‌టెక్ తగ్గి బరువు తగ్గుతారు. ఎందుకంటే సాల్టీ ఫుడ్స్ మానేస్తే హెల్తీ ఫుడ్స్ తింటాం కాబట్టి శరీరంలోని, ముఖ్యంగా కడుపు, నడుము చుట్టూ ఉన్న కొవ్వు తగ్గడానికి స్కోప్ ఉంటుంది. బ్లోటింగ్ వంటి సమస్యలకు గుడ్ బాయ్ చెప్పవచ్చు. అయితే, చాలా త్వరగా బరువు తగ్గితే ఆరోగ్యానికి హానికరం అని మాత్రం గుర్తు పెట్టుకోండి.జీర్ణ సమస్యలు : ఉప్పు డైజెషన్‌కు కూడా అవసరమే. ఉప్పులోని సోడియం స్టమక్ యాసిడ్ తయారు కావడానికి అవసరం. సడన్‌గా సాల్టిపుట్స్ మానేస్తే డైజెస్టివ్ సిస్టమ్ అడ్జస్ట్ అవదు. సాల్ట్‌కు బదులు ఫైబర్-రిచ్ ఫ్రూట్స్ వంటివి తింటే వాటిని అరిగించుకోవడానికి డైజెస్టివ్ సిస్టమ్‌కు కష్టమైపోతుంది. దీంతో కడుపు నొప్పి, ఇతర అజీర్తి సమస్యలు వస్తాయి అంటున్నారు నిపుణులు. మానసిక ఆరోగ్యం: ఉప్పును పూర్తిగా మానేస్తే బ్రెయిన్ మీద ప్రభావం పడే అవకాశం ఉంటుంది. ఇది ఒత్తిడి, ఆందోళన వంటి మానసిక సమస్యలకు దారితీస్తుంది. సోడియం శరీరంలోని ఫ్లూయిడ్స్ మెయింటెన్ చేయడానికి అవసరం. ఇది నాడీ వ్యవస్థ పనితీరుకు కూడా ముఖ్యం. సోడియం తక్కువైతే నాడీ కణాల మధ్య కమ్యూనికేషన్ సరిగ్గా జరగక మూడ్ పాడవుతుంది.

## ఈ కాయతో బోలెడన్నీ ప్రయోజనాలు



చేదు ఆరోగ్యానికి మంచి అని తెలిసిన కూడా చాలా మంది తినడానికి ఇష్టపెట్టుకోరు. చేదుగా ఉండే పదార్థాల జోలికి అసలు దగ్గరగా ఉండరు.చేదుగా ఉండే పదార్థాలకు కిలోమీటరు దూరంలో ఉంటారు. అయితే కూరగాయాల్లో కాకరకాయ చేదుగా ఉంటుంది. అసలు దీనిని తినడానికి ఎవరూ ఇష్టపడరు. కాకరకాయను ఎలా వండిన కూడా చేదుగా ఉంటుంది. కనీసం ఏడాదికి కూడా ఒక్కసారి కూడా వీటిని తినరు. ఇందులోని పోషకాలు శరీర ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుంది. ఈ కాకరకాయను వారానికి ఒకసారి అయిన తినడం వల్ల అనారోగ్య సమస్యలు బారిన పడకుండా ఆరోగ్యంగా ఉంటారని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనిని డైలీ తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా ఉపయోగపడుతుంది. ఇవే కాకుండా వ్యాధికారక ప్రమాదాల నుంచి కాపాడటంలో కాకరకాయలు ముఖ్య పాత్ర పోషిస్తాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. దీనివల్ల ఇవే కాకుండా ఇంకా బోలెడన్నీ ప్రయోజనాలు ఉన్నాయి. మరి ఈ ప్రయోజనాలేంటో తెలియాలంటే ఆలస్యం చేయకుండా ఈ ఆర్టికల్‌పై ఓ లుక్కేయండి. కాకరకాయలో ఎక్కువగా పాలీపెప్టైడ్-పి అనే ఇన్సులిన్ వంటి సమ్మేళనాలు ఉన్నాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో బాగా సహాయపడతాయి. కాకరకాయ మధుమేహం ఉన్నవారి ఆరోగ్యానికి చాలా మంచిది. ఇందులో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఇది మలబద్దకం వంటి సమస్యల నుంచి కాపాడుతుంది. చేదు అనారోగ్య వ్యాధుల నుంచి కాపాడుతుంది. ఇందులోని పోషకాలు చర్మ ఆరోగ్యాన్ని మేలు చేస్తాయి. అలాగే ఈ కాకరకాయ మొక్క ఆకులను పేస్ట్ చేసి తలకు అప్లై చేస్తే చుండ్రు తగ్గుతుంది. చేదు వల్ల తలలో పేలు వంటివి ఉన్న కూడా మాయమైపోతాయి. మీకు నచ్చిన విధంగా కాకరకాయను వండి తినడం వల్ల తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు. దీనిని తినలేమని అనుకునేవారు జ్యూస్ చేసి కూడా తాగవచ్చు. దీని జ్యూస్ తాగితే కిడ్నీ సమస్యలు, మోకాలి నొప్పులు తొందరగా తగ్గుతాయి. ఎలాంటి ఆపరేషన్, మందులు వాడకుండా కిడ్నీలోని రాళ్ల సమస్యలను తగ్గించవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొందరు మైగ్రేన్ సమస్యతో బాధపడుతుంటారు. ఎన్ని మందులు వాడిన ఈ సమస్య తగ్గదు. అలాంటి వారు కాకరకాయ ఆకలను మెత్తగా చేసి దానిని నుదిటిపై రాస్తే.. క్షణాల్లో తలనొప్పి నుంచి విముక్తి పొందుతారు.

జై భీమ్ POWER OF PEOPLE Jai Bheem

## టాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన దువ్వాడ మాధురి.. పవర్‌ఫుల్ పాత్రతో సినీ ఆరంగేట్రం




**'చీన్ టపాక్ డుం డుం' అనే చిత్రం ద్వారా మాధురి టాలీవుడ్ ఎంట్రీ**

**గైరమ్మత్త అనే పవర్‌ఫుల్ క్యారెక్టర్ పోషిస్తున్న మాధురి**

**సినిమా ప్రారంభోత్సవానికి తరలి వచ్చిన సినీ ప్రముఖులు**

వైసీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ తో ఉన్న అనుబంధం వల్ల రెండు తెలుగు రాష్ట్రాల్లో పాప్యులర్ అయిన మాధురి... ఇప్పుడు నటిగా తన అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. 'చీన్ టపాక్ డుం డుం' అనే విభిన్నమైన టైటిల్‌తో వస్తున్న చిత్రం ద్వారా ఆమె టాలీవుడ్ ఎంట్రీ ఇస్తున్నారు. ఈ చిత్రంలో ఆమె ఒక కీలక పాత్ర పోషిస్తున్నారు. ఈ సినిమాలో మాధురి 'గైరమ్మత్త' అనే గంభీరమైన పవర్‌ఫుల్ పాత్రలో కనిపిస్తున్నారు. తాజాగా విడుదలైన ఆమె పోస్టర్ చూస్తుంటే, సినిమాలో ఆమె పాత్ర చాలా వైవిధ్యంగా ఉండబోతోందని అర్థమవుతోంది. 'శుభం' సినిమా ఫేమ్ గవిరెడ్డి శ్రీనివాస్ హీరోగా నటిస్తుండగా, ఆయన సరసన బ్రిగిడా సాగా హీరోయిన్‌గా నటిస్తోంది. వైఎన్ లోహిత్ దర్శకత్వంలో 'విలేజ్ టాకీస్' బ్యానర్‌పై శ్రీను నాగులపల్లి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా ప్రారంభోత్సవానికి టాలీవుడ్ స్టార్స్ తరలివచ్చారు. స్టార్ హీరోయిన్ సమంత క్లాప్ కొట్టగా, గోపిచంద్ మలినేని, నందిని రెడ్డి, వశిష్ఠ వంటి ప్రముఖులు చిత్ర బృందానికి శుభాకాంక్షలు తెలిపారు. నర్సీపట్నం పరిసర ప్రాంతాల్లో షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని ఆగస్టు నెలలో విడుదల చేసేందుకు యూనిట్ ప్లాన్ చేస్తోంది.

## అషు రెడ్డి కేసులో సంచలన విషయాలు.. ఆత్మహత్య బెదిరింపులు

**అషు రెడ్డి చుట్టూ హనీ ట్రాప్ ఆరోపణలు**

**తన నుంచి రూ. 9.35 కోట్ల వరకు లాగేసిందంటూ ధర్మేంద్ర ఫిర్యాదు**

**డబ్బు అడిగినప్పుడల్లా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించిందని వెల్లడి**

టాలీవుడ్ నటి, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ అషు రెడ్డి చుట్టూ అల్లుకున్న 'హనీ ట్రాప్' ఆరోపణల ఉదంతం ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టిస్తోంది. అషు గురించి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా పనిచేస్తున్న ధర్మేంద్ర పలు సంచలన విషయాలను వెల్లడించారు. ముఖ్యంగా తాను ఇచ్చిన డబ్బును అడిగినప్పుడల్లా ఆత్మహత్య చేసుకుంటానని బెదిరించేదని ఆయన కీలక విషయానని తెలియజేశారు. పెళ్లి చేసుకుంటాననే సాకుతో అషు రెడ్డి, ఆమె కుటుంబ సభ్యులు తనను నిలువునా ముంచారని ధర్మేంద్ర ఆరోపించారు. 2018 నుంచి 2025 వరకు సాగిన ఈ వ్యవహారంలో ఆస్తులు, నగదు రూపంలో సుమారు రూ. 9.35 కోట్లు కాజేసినట్లు పోలీసుల ఎఫ్ఐఆర్ లో పేర్కొన్నారు. ప్రారంభంలో తన ఎడ్యుకేషన్ లోన్, వీసా సమస్యలు, సినీ కెరీర్ ఖర్చుల పేరుతో అషు రెడ్డి తన నుంచి భారీగా డబ్బు తీసుకున్నట్లు ధర్మేంద్ర తెలిపారు. ధర్మేంద్ర ఇచ్చిన డబ్బుతో అషు రెడ్డి మణికొండలో ఒక ఫ్లాట్ (రూ. 1.80 కోట్ల అడ్వాన్స్), సుమారు 5 కిలోల బంగారం, ఖరీదైన కార్లు కొనుగోలు చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. డబ్బులు తిరిగి అడిగినప్పుడల్లా తాను ఆత్మహత్య చేసుకుంటానని అషు రెడ్డి బెదిరించేదని, గతంలో రెండుసార్లు ఆత్మహత్యాయత్నం కూడా చేసిందని బాధితుడు వెల్లడించారు. ఈ ఆరోపణలను అషు రెడ్డి సోషల్ మీడియా వేదికగా ఖండించారు. తనపై తప్పుడు సమాచారం ప్రచారం చేస్తున్నారని, చట్టపరమైన చర్యలు తీసుకుంటానని ఆమె హెచ్చరించారు.





## రాజ్ చాలా గ్రేట్ : భర్తపై సమంత ప్రశంసలు

**గత డిసెంబర్ 1న రాజ్ నిడిమోరును పెళ్లాడిన సమంత**

**నిర్మాతలుగా 'మా ఇంటి బంగారం' సినిమాను నిర్మిస్తున్న జంట**

**రాజ్ అద్భుతమైన క్రియేటర్ అని ప్రశంసించిన సమంత**

దర్శకుడు, నిర్మాత రాజ్ నిడిమోరును ప్రముఖ సినీ నటి సమంత వివాహం చేసుకున్న సంగతి తెలిసిందే. ఇద్దరికీ ఇది రెండో వివాహం కావడం గమనార్హం. మరోవైపు, వీరి జీవిత ప్రయాణం సంతోషంగా, అన్యోన్యంగా ముందుకు సాగుతోంది. వ్యక్తిగతంగానే కాకుండా వృత్తిపరంగానూ సమంత-రాజ్ నిడిమోరుల బంధం మరింత బలపడుతోంది. 'ది ఫ్యామిలీ మ్యాన్ 2', 'సిటాడెల్: హనీ బన్నీ' వంటి విజయవంతమైన ప్రాజెక్టుల తర్వాత, ఇప్పుడు ఈ జంట 'మా ఇంటి బంగారం' సినిమా కోసం జట్టు కట్టారు. సమంత సొంత బ్యానర్ 'ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్' ద్వారా రాజ్ నిడిమోరు, హిమాంక్ దువ్వూరు కలిసి ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. నందినీ రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ మూవీపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా ప్రమోషన్లలో భాగంగా వెన్నెల కిషోర్ అడిగిన 'మీ ఫ్యామిలీ మ్యాన్' ఎలా ఉంటారు? అనే ప్రశ్నకు సమాధానంగా.. "రాజ్ చాలా గ్రేట్, ఆయనో అద్భుతమైన క్రియేటర్" అంటూ సమంత తన భర్తపై ప్రశంసలు కురిపించడం వారి మధ్య ఉన్న గౌరవాన్ని చాటిచెబుతోంది. 2025 డిసెంబర్ 1న కోయంబత్తూరులోని ఈశా యోగా సెంటర్‌లో అత్యంత నిరాడంబరంగా జరిగిన వీరి వివాహం అప్పట్లో పెద్ద సంచలనం. ఇప్పుడు పెళ్ళైన తర్వాత వస్తున్న వీరి కాంబినేషన్లో వస్తున్న తొలి చిత్రం కావడంతో ఫ్యాన్స్ ఈ సినిమా కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఒక సాధారణ గృహిణి పవర్‌ఫుల్ మహిళగా ఎలా మారిందనే కాన్సెప్ట్‌తో 'ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్టైనర్'గా వస్తున్న ఈ సినిమా మే 15న విడుదల కానుంది.